www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 93 | శనివారం 11, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00









## తెలంగాణకు ఎంత మంది సీఎంలు...?

ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్‌కు సెటైర్లు

వార్త 2లో


# 26 నుంచి రైతు భరోసా

8లో

- 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'
- సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా
- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- అభివృద్ధి, సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు







## ఇండియా బ్లాక్ శాశ్వతం

వివరాలు 2లో.

ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు.



## సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి

వివరాలు 2లో.

గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని ప్రశ్నించింది.

## అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా ?

- ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా ప్రత్యేక పరిమితులా
- గేమ్‌ఛేంజర్ టిక్కెట్ ధరల పెంపు, షోలపై హరీష్ రావు విమర్శలు



వార్త 2లో



## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం

వార్త 2లో




## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసిబి దూకుడు

హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి విచారణ

నిధుల విడుదలకు అనుమతులపై ప్రశ్నలు

2



## ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి అభ్యర్థుల ప్రకటన

2

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే



2

## కేటీఆర్‌పై బంజారాహిల్స్ పోలీసుల కేసు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు బంజారాహిల్స్ పోలీసులు షాక్ ఇచ్చారు. అనుమతి లేకుండా ర్యాలీ చేశారంటూ అందిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. గురువారం ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో భాగంగా ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను విచారించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వరకూ కేటీఆర్ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.



## కాలుష్యరహిత నగరంగా హైద్రాబాద్

- చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మీద ఎలా ఉండాలో తెలియటం లేదు
- కాలుష్య కారక వాహనాలకు అవుటర్ రింగ్‌రోడ్‌కు
- స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు
- వారు క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుందుకు చర్యలు
- విద్యార్థులకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచాం
- సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

2

## తెలంగాణకు ఎంత మంది సీఎంలు...?

### ట్వీటర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ రేవంత్‌కు సెటైర్లు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణకు ఎంత మంది సీఎంలు ఉన్నారో కాంగ్రెస్ పార్టీ గానీ, రేవంత్‌రెడ్డి గానీ ప్రజలకు చెప్పాలని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ఒక ముఖ్యమంత్రిని ఎన్నుకుంటే.. ఇంకో అర డజన్ మంది ఫ్రీగా వచ్చారు..! ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టం అని కేటీఆర్ పేర్కొన్నారు. 1ప్లస్6 ఆఫర్ సీఎం వ్యవస్థని స్వతంత్ర భారత చరిత్రలో ఎప్పుడు చూడలేదెమో అని కేటీఆర్ సెటైర్లు వేశారు. వికారాబాద్ సీఎం తిరుపతి రెడ్డికి ఇవే నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా పాలన కాబట్టి ప్రజలకి మీ అనుముల సీఎంలలో ఎవరు కావాలో ఎంచుకునే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచన చేశారు. సీఎం ఎంపిక కోసం ఐవీఆర్ఎస్ పద్ధతి పెడితే బాగుంటుందేమో చూడండి అని రేవంత్ రెడ్డికి ఒక చిన్న విన్నపం చేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## ఇండియా బ్లాక్ శాశ్వతం

### ఎన్నికల్లో పోటీ కోసం కాదు : ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే ఈ కూటమిని ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం సూచించారు. కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో 'ఇండియా' కూటమి భవిష్యత్తు గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఫరూక్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఈ కూటమి శాశ్వతం. ఇది ప్రతి రోజు, ప్రతి క్షణానికి సంబంధించినది' అని అన్నారు. అయితే ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేయదని తెలిపారు. జమ్ముకశ్మీర్ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

## అసెంబ్లీలో చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఎలా ?

### ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా ప్రత్యేక పరిమితులా

### గేమ్‌ఛేంజర్ టిక్కెట్ ధరల పెంపు, షోలపై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గేమ్ చేంజర్ సినిమా అదనపు షోలు వేసుకునేందుకు అనుమతి ఇవ్వడంపై హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సీఎం తీరు చూస్తే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందన్నారు. ఇదే అంశంపై ట్విట్టర్ వేదికగా స్పందించిన హరీష్ రావు.. 'ఒక మహిళ మృతి చెందారు. ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రెడ్డి.. రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు' అంటూ విమర్శలు గుప్పించారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా? అని హరీష్ రావు ప్రకటించారు. అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోస్‌కి అనుమతి ఇవ్వడం సభను అవమానించడమేనని అన్నారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని హరీష్ రావు ప్రకటించారు. మాట తప్పం, మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్ల పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ది చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హరీష్ రావు సూటిగా ప్రకటించారు.'గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి చెందారు. మరో పసివాడు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్ తీసుకున్నారు. దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి' అని హరీష్ రావు ప్రశ్నించారు.

## ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఎసిబి దూకుడు

### హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి విచారణ

### నిధుల విడుదలకు అనుమతులపై ప్రశ్నలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఏసీబీ విచారణ కొనసాగింది. శుక్రవారం దాదాపు 6 గంటలుగా బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ రికార్డులను పరిశీలించిన ఏసీబీ అధికారులు వాటిని బీఎన్ఎల్ రెడ్డి ముందు ఉంచి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. హెచ్ఎండీఏ బోర్డు ఖాతా నుంచి ఎఫ్ఈవోకు రూ.55 కోట్లు రిలీజ్ చేయడంలో బీఎల్ఎన్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. ఈ మేరకు నేడు విచారణ చేపట్టింది. అయితే ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఆదేశాలతోనే నగదు రిలీజ్ చేసినట్లు విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను ప్రొసీడింగ్స్ అన్ని పూర్తి చేశానని రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. ఇందులో తన సొంత ప్రయోజనాలు ఏమీ లేవని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి వివరించినట్లు సమాచారం. ఒకవైపు మంత్రి కేటీఆర్.. మరోవైపు పైఅధికారి ఒత్తిడి వల్లే రూ.55 కోట్లకు సంబంధించి తాను ప్రొసీడింగ్స్ చేసినట్లు బీఎల్ఎల్ రెడ్డి విచారణలో చెప్పారు. నగదు బదిలీ చేస్తే భవిష్యత్తులో ఇరుక్కుపోతామని తనకు ముందే తెలుసని ఏసీబీ అధికారులకు బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. అయినా అప్పటి పరిస్థితుల వల్లే నిబంధనలకు విరుద్ధంగా ముందుకు వెళ్లాల్సి వచ్చినట్లు చెప్పినట్లు సమాచారం. తాను ఏసీబీ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని, ఈడీ అడిగిన ప్రశ్నలనే మీరూ అడుగుతున్నారని ఏసీబీ అధికారులకు ఆయన చెప్పినట్లు తెలుస్తోంది. ఈడీ అడిగిన ప్రశ్నలన్నిటికీ తాను సమాధానం ఇచ్చానని, ఏసీబీ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి అభ్యర్థుల ప్రకటన

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి

### టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమురయ్య

### మరో అభ్యర్థిగా సర్వోత్తం రెడ్డిల పేర్లు వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. అందరి కంటే ముందుగానే మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ప్రత్యర్థి పార్టీలకు బీజేపీ షాక్ ఇచ్చింది. రాష్ట్రంలో రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిజామాబాద్– ఆదిలాబాద్– కరీంనగర్– మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరును బీజేపీ ఖరారు చేసింది.

# సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై అసంతృప్తి

### ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని

### హైకోర్టు ఆదేశం

### గేమ్‌ఛేంజర్‌కు ప్రత్యేక అనుమతులపై విచారణ 24కు వాయిదా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల ధరలు, ప్రత్యేక ప్రదర్శనలపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రత్యేక ప్రదర్శనల అనుమతిపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ పరోక్షంగా ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడమేంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన తర్వాత తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. కాగా.. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 సినిమా రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందగా... బాలుడు అస్వస్థతకు గురయ్యాడు. ఈ కేసుకు సంబంధించి అల్లు అర్జున్ జైలుకు వెళ్లి.. బెయిల్‌పై బయటకు వచ్చారు. అయితే తొక్కిసలాట ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఇకపై బెన్‌ఫిట్‌షోల కు అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దిల్ రాజు నేతృత్వంలో సినీ పెద్దలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలువగా ఇదే విషయాన్ని తేల్చి చెప్పారు సీఎం. ఇదిలా ఉండగా... శంకర్ దర్శకత్వంలో రాంచరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమా టికెట్‌ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అర్ధారత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలకు అనుమతించని ప్రభుత్వం.. తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల షోకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గేమ్ ఛేంజర్ సినిమా టికెట్ల పెంపు, స్పెషల్ షోలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కొందరు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్ రెడ్డి విచారించగా.. గేమ్ చేంజర్ సినిమా స్పెషల్ షోకు అనుమతి ఇవ్వడంపై పిటిషనర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. టికెట్ పెంపుపై ఉత్తర్వులు ఇవ్వకుండా ఆదేశించాలని హైకోర్టును పిటిషనర్ కోరారు. దీనిపై విచారణను శుక్రవారానికి వాయిదా వేసిన కోర్టు.. నేటి విచారణలో ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. తెల్లవారుజామున షోలకు అనుమతి ఇవ్వడంపై పునసమీక్షించాలని హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 24కు హైకోర్టు వాయిదా వేసింది.

# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం





### వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం

### యాదాద్రి, భద్రాద్రి, ధర్మపురిల్లో ఉత్తర ద్వారదర్శనం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వైకుంఠ ఏకాదశి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం రాత్రి నుంచి పలు వైష్ణవాలయాలకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఆలయాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు ఉత్తరద్వార దర్శనం కల్పించారు. ఈ రోజు విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున భక్తులు లక్షలాదిగా వైష్ణవాలయాలకు తరలి వస్తారు. తిరుమలలో స్వామివారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు.భద్రాచలంలో సరిగ్గా ఉదయం 5 గంటలకు భక్తులకు సీతారామచంద్ర స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. స్వామి సేవలో తరించేందుకు భక్తులు భారీ ఎత్తున తరలివచ్చారు. యాదగిరిగుట్టలో స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. గరుడ వాహనంపై వాసుదేవుడి రూపంలో స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నారు. ఇవాళ స్వామివారికి గరుడ సేవోత్సవం, తిరువీధిసేవ నిర్వహించనున్నారు. ధర్మపురి నరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు.గోదావరిలో స్నానాలు ఆచరించిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు. జంటనగరాల్లో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వెంకటేశ్వరాలయాలు, బంజారాహిల్స్ వేంకటేశ్వరాలయం, చిక్కడపల్లి, పెద్దమ్మగుడి, నానాక్‌రామ్ గూడ, ఓల్డ్ సిటీ రంగనాథ స్వామి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు చేసారు. వేకవ జామునుంచే ఆలయాలను దర్శించుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. చిలుకూరు ఆలయానికి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# కాలుష్యరహిత నగరంగా హైద్రాబాద్

### చంద్ర మండలానికి వెళ్లిన భూమ్మీద ఎలా ఉండాలో తెలియటం లేదు

### కాలుష్య కారక వాహనాలకు అవుటర్ రింగ్‌రోడ్‌కు

### స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు

### వారు క్యాంటీన్లు ఏర్పాటు చేసుకుందుకు చర్యలు

### విద్యార్థులకు 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచాం

### సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు ప్రయత్నిస్తు న్నామని, చంద్ర మండలానికి వెళ్తున్నాం.. కానీ భూమిపైన ఎలా ఉండాలో మాత్రం తెలుసుకోలేకపోతున్నామని అన్నారు. సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కాలుష్యకారక వాహనాలను అవుటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలిస్తున్నామన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల్లో 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వయం సహాయక మహిళా సంఘాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేయించామన్నారు. మహిళా సంఘాలతో సోలార్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి చేసేలా మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని, హైటెక్ సిటీ పక్కనే మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మూడున్నర ఎకరాల స్థలంలో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. తెలంగాణలో ఆటో మొబైల్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామని, మచిలీపట్నం పోర్ట్‌ను అనుసంధానం చేస్తు రోడ్లు రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. రీజనల్ రింగ్ రైల్వే లైన్ మంజూరు చేయాలని ప్రధాని మోదీని కోరామని చెప్పారు. చైనా తరహాలో క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని, అవుటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ప్రతి యేడాది లక్షా పదివేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారన్నారు. ఎక్కువ మంది విద్యార్థుల్లో స్కిల్ ఉండటం లేదని, టాటా గ్రూప్‌తో కలిసి 2400 కోట్లతో రాష్ట్రంలోని ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామన్నారు. నైపుణ్యాల పెంపు కోసం ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, ఐఎస్ బీ తరహాలో స్కిల్ యూనివర్సిటీ కోసం ఆనంద్ మహీంద్రా చైర్మన్‌గా బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ కార్పస్ ఫండ్ కోసం సీఐఐ ప్రతినిధులు మద్దతు ఇవ్వాలని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. సీఐఐ ప్రతినిధులు ఎప్పుడైనా వచ్చి తనను కలవచ్చు.. తమ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచంలో హైదరాబాద్‌ను చైనాకు ప్లస్ సిటీగా మార్చే వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్ , దుబాయ్ వంటి నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని వివరించారు. భారతదేశంలోనే గొప్ప నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్నాం.. ఇందులో సేవా రంగం మాత్రమే ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించామని ప్రకటించారు. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహిత నెట్ జీరో సిటీగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నామని అన్నారు. భారతదేశంలోనే ఎలక్ట్రిక్ వాహనాలు అత్యంత వేగంగా తెలంగాణలో అమ్ముడవుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే

### ఫార్ములా రేస్ కేసులో నిధులు ఎందుకు బదలాయించారు

### 700 కోట్లు ఏ కృద లాభాలు వచ్చాయో కెటిఆర్ చెప్పగలడా

### కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ అరెస్ట్ అయితే ఆందోళనలు ఎందుకు చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా అని ప్రశ్నించారు. అందుకోసం ఏమైనా జైలుకు వెళతారా అని నిలదీస్తూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సర్కార్ సొమ్మును అక్రమంగా కట్టబెట్టి పైగా అడ్డగోలుగా మాట్లాడతవా అని కేటీఆర్ పై సీరియస్ అయ్యారు. కేబినెట్ ఆమోదం లేకుండా విదేశీ కంపెనీకి అంత అర్జెంట్‌గా 55 కోట్లు విడుదల చేయాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్ తో ప్రభుత్వానికి రూ.700 కోట్లు లాభం వచ్చిందని కేటీఆర్ అంటున్నారు.. మరీ ఆ లాభాలు ఎక్కడ వచ్చాయో చూపించాలని డిమాండ్ చేశారు. లొట్టపీసు సీఎం, లొట్ట పీసు ప్రభుత్వం అని కేటీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారు..? ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌ను అడ్డగోలుగా తిడుతున్నా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేంటని అన్నారు. ఢిల్లీ వెళ్లి కేసీఆర్ కాంగ్రెస్ హై కమాండ్‌కు కప్పం కడుతున్నందుకే రేవంత్ ఏం చేయలేకపోతున్నారా.. అని నిలదీశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని.. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై, కేసీఆర్ కుటుంబ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరు కొనసాగిస్తోందని ఈ సందర్భంగా బండి సంజయ్ స్పష్టం చేశారు.

# అజ్ఞాతం వీడి.. జనజీవన స్రవంతిలో కలవండి

## -సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా

**వరంగల్, అక్షిత బ్యూరో:**



హాసన్ పర్తి మండలంలోని వంగపాడు గ్రామానికి చెందిన మావో యిస్టు నేత మందా రూబెన్ అలి యాస్ మంగన్న గత 40 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉండగా.. కుటుంబాన్ని శుక్రవారం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా పరామర్శించారు. ఈ సందర్భంగా రూబెన్ తల్లి చంద్రమ్మతో పాటు కుటుంబ సభ్యుల ప్రస్తుతస్థితిగతులతో పాటు చంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై డీసీపీ అడిగి తెలుసు కున్నారు. అనంతరం సోమయ్య తల్లి చంద్రమ్మకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పంపించిన చీరతో పాటు కుటుంబ సభ్యు లకు దుప్పట్లు,నిత్యా వసర సరకులను పోలీసు అధికా రులు అందజేశారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో వుంది మావోయిస్టు పార్టీలో పని చేసి సాధించింది శూన్యమని. ఇకనైనా రూబెన్ అజ్ఞాతం వీడి జనంలోకి రావాలని, ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గిందని. ఇవే కాకుండా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నారని. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో హత మయ్యారని. అదేవిధంగా. మందా రూబెన్ ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే, ఆయనపై ఉన్న రివార్డ్ పాటుప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజ నాలు అందేలా కృషిచేస్తామని డీసీపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ తిరుమల్, స్పెషల్ బ్రాంచ్ 2 ఏసీపీ పార్థసారథి, హాసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు తదితర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో కొమ్మాయిగూడెం ప్రీమియర్ లీగ్(కేపీఎల్) సీజన్ 3 పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామన్నపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బాలగోని నరసింహ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ యువకులు శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారు. జిల్లా రాష్ట్రస్థాయిలో కూడా యువత నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో రాణించిన కానిస్టేబుల్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గత నెల హైదరాబాద్ లోని ఈ.సి.ఐ.ఎల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ అథ్లెటిక్స్ పోటీల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మ్డ్ రిజర్వ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ సాయిరాం ఐదు కిలోమీటర్ల పరుగులో కాంస్య పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా పతకాన్ని సాధించిన కానిస్టేబుల్ ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. భవిష్యత్తు మరిన్ని పతకాలను సాధించి ఇతరులకు స్ఫూర్తి కావాలని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ అడ్మిన్ స్పర్జన్ రాజ్ పాల్గొన్నారు.

## జనవరి 13 నుండి ప్రయాగ మహా కుంభమేళా ప్రారంభం ప్రముఖులకు ఆహ్వానం..

### భారతీయ సంస్కృతి సంపదకు నిదర్శనం మహాకుంభమేళా ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మహాపవిత్రంగా 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే మహాకుంభమేళ కు హిమాలయ తపస్వి శ్రీశ్రీ సిద్ధి యోగివారు మన నేతాజీ నగర్ గుల్ మోహర్ పార్క్ కాలనీ శ్రీ సాయి బృందావన క్షేత్రం కు మహా కుంభ మేళా ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించడం జరిగింది. సుమారుగా ఒక కోటి నాగ సాధువులు సాధువులు సద్గురువులు, పీఠాధిపతులు ఇందులో పాల్గొంటారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి మహా పవిత్ర కుంభమేళలో మమ్మల్ని ఆహ్వానించడం చాలా సంతోషము అది మన అదృష్టము అని అన్నారు.వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో జోషి రాఘవేంద్ర శర్మ ఎంగయ్య గౌడ్ ఇంకా భక్తులు మరియు కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ గారు కే నరసింహ యాదవ్, కాలనీ ఉపాధ్యాయులు రాయుడు, మందుల శీను యాదవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు సాయి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. మహా కుంభమేళానికి వచ్చే భక్తులు ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర శర్మ గారి ఫోన్ నెంబర్ సంప్రదించగలరు.. 8096824549

## మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే,

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

మాదిగలకు తెలంగాణ రాష్ట్రం లో 12% రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రధాన డిమాండ్ తో మాదిగ విద్యార్థి మరియు మాదిగ సంఘాల ఐకాసా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో చేపట్టిన మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ కరపత్రాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పి .ఎ. సి చైర్మన్ అరికెపూడి గాంధీ నివాసంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది, ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జాక్ వ్యవస్థాపకులు డా: పిడమర్తి రవి నాయకత్వంలో విజయవంతం చేయాలని మాదిగ జాక్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చిరుమర్తి రాజు కోరారు.

## గ్రేట్ వే పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు..





**అక్షిత, తిరుమలగిరి (సాగర్) :**

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని స్థానిక గ్రేట్ వే పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి సంక్రాంతి సెలవు లను ప్రకటించిన నేపథ్యంలో ప్రిన్సిపాల్ బ్రహ్మచారి ఆధ్వర్యంలో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో హరిదాసు, గంగిరెద్దు, వివిధ సాంప్రదాయ పద్ధతులలో వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులచే ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మచారి మాట్లాడుతూ రైతులు భోగి భాగ్యాలతో సకల సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రైతులకి పంట చేతులకు వచ్చే సమయం కావడంతో భోగి సంక్రాంతి కనుమలను ఘనంగా నిర్వహించుకుంటారని సూర్యుని యొక్క గమనం దక్షిణాయనంనుండి ఉత్తరాయణంలోకి ప్రవేశించే రోజునే సంక్రాంతి పండుగ నిర్వహిస్తారని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇటీవల పాఠశాలలో నిర్వహించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలలో ఉత్తమ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు లక్ష్యంతో చదవాలని రానున్న కాలమంతా పరీక్షా సమయము అని పదో తరగతి విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి భోగి మంటలు వేసి ఆనందోత్సాహాల మధ్య నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లెంకలపల్లి బ్రహ్మచారి, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, వంగూరి శ్రీనివాస్, బషీర్, శ్యాంసుందర్, వై. శ్రీనివాసులు, లింగస్వామి, శోభారాణి, సిహెచ్ మంజుల, మోక్షారాణి, సరిత, లక్ష్మి, హామీద, కల్పన, భాను సుల్తానా, రాజలక్ష్మి, పి ఈ టీ లు ప్రవీణ్ కుమార్, హాస్టల్ వార్డెన్ లు సిహెచ్ సింహాద్రి, లచ్చు నాయక్ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు....

## దోమలు బాబోయ్ దోమలు వణుకుతున్నప్రజలు

### -పట్టించుకోని అధికారులు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



మియాపూర్ వర్షాకాలం ముగిసిపోయి చలికాలం కావడంతో పరిసరాలన్ని గడ్డి, చిన్న చిన్న మొక్కలతో పచ్చగా మారిపోయాయి. ధీంతో పాటే దోమలు కూడా విపరీతంగా పెరిగిపోయి మనుషుల మీద దండ యాత్ర చేస్తున్నాయి. వాటిని లార్వా దశలోనే నిర్మూలించాల్సిన అధికారులుపట్టించుకోకపోవడం తో అవి మరింతగా వృద్ధి చెందాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని చందానగర్ సర్కిల్ మియాపూర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలు, బస్తీల్లో దోమలు వీర విహారం చేస్తున్నాయని గ్రామస్తులు, కాలనీ వాసులు తెలిపారు. గత కొన్ని రోజులుగా దోమల బెడద ఎక్కువైందనీ, వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్త%శీ% చేస్తున్నారు. గతం లో పిర్యాదు చేయగా ఒకసారి రెండు సార్లు ఫాగింగ్ చేశారని, మళ్ళీ నాలుగైదు నెలలు గా ఒక్కసారి కూడా ఫాగింగ్ చేయడం లేదని వాపోతున్నారు.

### దోమల మందు పిచికారీ చేయాలి - గ్రామస్తులు

మక్త గ్రామం లో దోమల నివారణకు దోమల మందును పిచికారీ చేయాలనీ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వీధుల్లో, చెత్త వేసే ప్రాంతాల్లో, నీరు నిలువ ఉండే ప్రాంతాలు, చెరువు చుట్టూ దోమ నివారణకు స్ప్రే లు పిచికారీ చేయాలనీ కోరుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఆన్ లైన్ ద్వారా పిర్యాదులు చేసినా ఎవ్వరు పట్టించుకోవడం లేదన్నారు.

### వైరల్ ఫివర్ లు వచ్చే అవకాశం ఉంది...

అసలే వర్షాకాలం కావడంతో సాధారణంగా వైరల్ ఫివర్ లు వస్తుంటాయి. పైగా దోమలు ఎక్కువవ్వడంతో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు.గ్రామం లో, గ్రామం చుట్టూ పక్కలా చెత్త కుప్పలు, మురికి నీటి ప్రవాహాలు ఉండడంతో పాటు, పిచ్చి మొక్కలు కూడా విపరీతంగా పెరిగాయని ఇవన్నీ దోమలు పెరగడానికి కారణమా య్యాయని, వీటిని తొలిగించాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. ఫాగింగ్ తో పాటు, దోమల నివారణకు మందులను పిచికారీ చేయాలనీ వారు కోరుతున్నారు

### అధికారులు చర్యలు తీసుకోవాలి



దోమల నివారణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. ఇపుడు అసలే కొత్త కొత్త రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మరోసారి కరోనా లాంటి జబ్బులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకొని అయినా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అయన అన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా వేములకొండ పద్మ



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ కాంగ్రెస్ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఒకటవ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ నియామకం అయ్యారు. శుక్రవారం హైదరాబాదులోని గాంధీభవన్లో జరిగిన సమావేశంలో తెలంగాణ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ప్రకటించారు.అనంతరం హైదరాబాదులోని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని మహిళల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి , సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి,రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డికి ,పోతు భాస్కర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్పొరేటర్ శ్రీకాంత్ ప్రత్యేకపూజలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని బి.కె ఎన్ క్లేవ్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయము ను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల లో పాల్గొన్న మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు,నాయకులకు,కార్యకర్తలకు పాత్రికేయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు వైకుంఠ ఏకాదశి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, ముక్కోటి ఏకాదశి రోజున మహావిష్ణువు గరుడ వాహనంపై విహరిస్తూ. మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి. భక్తులకు దర్శనం ఇస్తారని పురాణాలు చెపుతున్నాయి. ఉత్తర ద్వారం గుండా సాక్ష్యత్తు మహా మహావిష్ణువు దర్శిస్తే..మోక్షం కలుగుతుంది అని సర్వ జనులకు శుభంకలగాలి.మహావిష్ణువు అనుగ్రహము మీకు కలగాలని కోరుకుంటున్నాను అని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నరేందర్ రెడ్డి , ప్రతాప్ రెడ్డి సాయికృష్ణ, స్వామి నాయుడు, తిరుపతి నాయుడు, భూపాల్ రెడ్డి గంగిరెడ్డి, కృష్ణ రావు సదానందం, శ్రీకాంత్ రెడ్డి , వెంకటేశ్వర్లు, జనార్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మరియు పాల్గొన్నారు.

## ఆర్జేసీ కృష్ణ చేతుల మీదుగా తెలంగాణ కెరటం క్యాలెండర్ల ఆవిష్కరణ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రముఖ విద్యావేత్త పలు సంస్థల అధినేత ఆర్జేసీ కృష్ణ చేతుల మీదుగా ప్రముఖ తెలుగు దిన పత్రిక తెలంగాణ కెరటం నూతన సంవత్సరం (2025) క్యాలెండర్లను శుక్రవారం ఆయన ఛాంబర్?లో ఆవిష్కరించారు.పత్రికలు ప్రజా స్వామ్యానికి పట్టుకొమ్మలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు దోహదపడాలని పేర్కొన్నారు. ప్రజా స్వమ్యంలో నాల్గవ స్థంబంగా పత్రికా వ్యవస్థ పనిచేయాలని రాజకీయాలకు అతీతంగా వార్తలు రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐటీ కళాశాల ప్రిన్సీపాల్? డాక్టర్? రాజ్?కుమార్? అకాడమిక్? డైరెక్టర్? జి. ప్రవీణ్? కుమార్? టీవీ4 రిపోర్టర్? నాగరాజు తెలంగాణ కెరటం ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...


# మానవ తప్పిదమే విషాదానికి కారణం

**మానవ తప్పిదం కారణంగానే తిరుపతి నగరంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారని స్పష్టమవుతున్నది. తిరుమలకు వైకుంఠ ఏకాదశి నాడు భక్తులు పోటెత్తడం ఆనవాయితీగా వస్తున్నది. క్రౌడ్ మేనేజ్‌మెంట్ విషయంలో టిటిడి ఉద్యోగులకు అపారమైన అనుభవం వున్నది. అయితే ఈ పరిస్థితి ఎందుకు తలెత్తింది? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా చర్చ జరుగుతున్నది.జరిగిన ఘటనలో వ్యక్తులకు, సంస్థలకు దురుద్దేశాలు ఆపాదించలేం. ఏ ఒక్కరూ ఇలాంటివి జరగాలనుకోరు. కాకపోతే ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవటం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం తదితర కారణాలతో తిరుపతిలో ఆరుగురు భక్తులు చనిపోయారు. 40 మంది క్షతగాత్రులయ్యారు.వైకుంఠ ఏకాదశి నాడు లక్షల సంఖ్యలో జనం తిరుమలకు వస్తారన్న అంచనాలు ఉన్నప్పటికీ దానికై చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టత లోపించడం వైఫల్యంగా కనిపిస్తున్నది.**



తిరుపతిలో ఏర్పాటు చేసే టికెట్ కేంద్రాలు స్థానికులకు మాత్రమేనని గతంలో ప్రకటించేవారు. ఎవరైనా ఇతర ప్రాంతాల భక్తులు కౌంటర్ల దగ్గరకు వచ్చినా టికెట్లు ఇచ్చేవారు. ఈ దఫా లోపం ఏమంటే%ొా% టికెట్ లేని వారిని తిరుమల కొండకు అనుమతించబోమని యాజమాన్యం ప్రకటిం చింది. దీనివల్ల ముఖ్యంగా తమిళనాడు ప్రాంతం నుంచి చాలా పెద్ద సంఖ్యలో ఎలాగైనా వైకుంఠ ద్వారాలలో ప్రవేశం పొందాలనే ఆతృతతో భక్తులు తిరుపతి చేరుకున్నారు. బుధవారం ఉదయానికి దూర ప్రాంతాల నుంచి రాత్రంతా ప్రయాణం చేసి అలసిపోయిన భక్తులు టికెట్ కౌంటర్లకు చేరుకున్నారు. గురువారం ఉదయం ఐదు గంటల నుంచి టికెట్లు ఇస్తారని ముందస్తుగా అధికారులు ప్రకటన చేసినా బుధవారం ఉదయం 10 గంటలకే కౌంటర్ల దగ్గరకు భక్తులు చేరుకోవడం మొదలైంది. ప్రతి గంటకు భక్తుల సంఖ్య పెరగడం ఉదయం నుంచి కనబడుతూనే ఉంది. పెరుగుతున్న సంఖ్యను దృష్టిలో పెట్టుకొని పోలీసు యంత్రాంగం తగిన జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ఘటన జరిగేది కాదు.టిటిడి ఉన్నతాధికారులు, బోర్డు చైర్మన్ పలుమార్లు ప్రకటనలు చేశారు. భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్ని ఏర్పాట్లు చేపట్టామని, 3,000 మంది పోలీసులు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో ప్రశాంతమైన వాతావరణంలో దర్శన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు. ఇన్ని వేల మంది పోలీసులను కేటాయించామని చెబుతున్నా కౌంటర్లు దగ్గర భక్తులను నియంత్రించడానికి, క్రమబద్ధీకరించడానికి పోలీసులు పరిమిత సంఖ్యలో ఉండటం ఈ దుస్థితికి కారణంగా ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. టిటిడి టికెట్ కౌంటర్లను తిరుపతిలోని మూడు కేంద్రాల్లో నిర్వహిస్తున్నది. వేల సంఖ్యలో జనం రావడం టికెట్లు పొందడం అనేది ప్రతి రోజూ జరిగేది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా మూడు కౌంటర్లకు అదనంగా మరో ఐదు కౌంటర్లను టిటిడి ఏర్పాటు చేసింది. తిరుమల కొండపై స్థానికులకు బాలాజీ నగర్‌లో కౌంటర్ ఏర్పాటు చేశారు. మొత్తం తొమ్మిది కేంద్రాల్లో 90 కౌంటర్లను టిటిడి ఏర్పాటు చేసింది.వాస్తవంగా ఒక్కో కౌంటర్ దగ్గర పది వేల మంది జనం వచ్చినా లైన్ కదులుతూ ఉంటే మేనేజ్ చేయడం పెద్ద సమస్య ఏమీ కాదు. ఇది టిటిడి ఉద్యోగులకు తెలిసిన విద్యే. వచ్చిన జనాన్ని నియంత్రించకపోగా కౌంటర్లకు తాళాలు వేసి లైన్లోకి జనాన్ని పంపకపోవడం దారుణం.జన సమ్మర్ధంగా ఉన్నటువంటి ప్రాంతాల్లో, నివాస ప్రాంతాల్లో సన్నని ఇరుకు దారులలో వీటిని ఏర్పాటు చేయడం, మలమూత్ర విసర్జనకు కూడా అవకాశం లేకుండా ఉండటం, ఆఖరుకు ఆహారం, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఎక్కడి నుంచో దూర ప్రాంతాల నుంచి వచ్చి గంటల తరబడి వేచి ఉండటం అడుగడుగునా కనిపించింది.బైరాగి పట్టెడ లోనైతే గడ్డి తొక్కేస్తారన్న కారణంతో పార్కులో నీళ్లు పట్టేయడంతో ఎక్కడ కూర్చోవాలో తెలియక బురద నీళ్లలోనే వేల మంది నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. గంట గంటకు జనం విపరీతంగా పెరుగుతున్నా పోలీసుల సంఖ్యను పెంచాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్న ఆలోచన టిటిడి కి, ప్రభుత్వ యంత్రాంగానికి, పోలీసులకు రాకపోవడం అన్యాయం. తిరుపతిలో ఏర్పాటు చేసిన దాదాపు అన్ని కేంద్రాల్లో ఈ తొక్కిసలాటలు, ఘర్షణలు జరిగాయి.రెండు కేంద్రాల్లో భక్తులు మరణించారు. బైరాగి పట్టెడ కేంద్రంలో తొక్కిసలాట తర్వాత అంబులెన్స్ కోసం అర గంటకు పైగా నిరీక్షించాల్సి వచ్చిందంటే నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. దాదాపు అన్ని కేంద్రాల్లో గాయాలపాలైన వాళ్ళు, ఊపిరాడక ఇబ్బందులు పడిన వాళ్ళు, టికెట్లు వద్దని వెనక్కు వెళ్లిపోయిన వారు వందల సంఖ్యలో కనిపించారు. క్యూలైన్ల నిర్వహణలో అడుగడుగునా ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపించింది.గతంలో క్యూలైన్ల ఏర్పాటును తిరుమల జెఇఓ ఆధ్వర్యంలో కలెక్టర్, ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు, టిటిడి ఉద్యోగులు సమన్వయంతో నిర్వహించేవారు. ఈ దఫా ప్రతిరోజూ సమీక్షలు చేయడం, గొప్పగా నిర్వహిస్తున్నామని ప్రకటనలు చేయడం వల్ల విపరీతమైన ప్రచారం లభించింది. పూర్వం వైకుంఠ ఏకాదశికి వచ్చేవాళ్ళకి టిక్కెట్ లేకపోయినా సర్వదర్శనానికి అనుమతించేవారు. ఈ దఫా టిక్కెట్ లేకపోతే తిరుమలకు రావడానికి వీల్లేదని ప్రకటన చేయడంతో ప్రతి ఒక్కరూ 'ఏదో రకంగా టిక్కెట్టు సంపాదించాలి. వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాల'న్న ఆత్రుత ఈ తొక్కిసలాటకి కారణమైనట్టుగా కనిపిస్తున్నది.దర్శనం జరిగే పది రోజులూ టికెట్లు ఇచ్చే పద్ధతి గతంలో ఉండేది. ఇప్పుడు మూడు రోజులకు కుదించడం కూడా ఒత్తిడి పెరగడానికి కారణంగా భక్తులు అంటున్నారు. దర్శనాల విషయంలో టిటిడి కి నిర్దిష్టమైన విధానాలు ఉన్నాయి. వాటి ప్రకారమే నడుస్తుంటుంది. టిటిడి ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం కంటే శ్రీవారి సేవకులను, పోలీసుల్ని నమ్ముకోవటం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని కొందరు ఉద్యోగులు వ్యాఖ్యానించారు.స్థానికేతరులు తిరుపతి నగరంలో ఎక్కడ చూసినా కనబడ్డారు. జనం పెరిగిపోవడంతో స్కూలు నుంచి ఇళ్లకు వచ్చే పిల్లల బస్సులు సైతం ఆలస్యంగా నడిచాయి. ఉద్యోగులు ఇబ్బంది పడ్డారు. తిరుపతి నగర ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇలాంటి కేంద్రాలు నివాస ప్రాంతాల్లోనూ జనసమ్మర్ధం ఉండే ప్రాంతాల్లోనూ ఇరుకు వీధుల్లోనూ కాకుండా తారకరామా స్టేడియంలోనూ, నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లలోనూ ఏర్పాటు చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవడం, ప్రత్యామ్నాయాలను ఆలోచించక పోవడం వంటి విషయంలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది.తిరుపతి ఘటన ఎవరికి ఎంత నష్టం? ఎంత లాభం? అనే లెక్కలు వేసుకుంటూ అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు పరస్పర విమర్శలు చేసుకోవడం దురదృష్టకరం. జరిగిన ఘటనలో బాధితులను ఆదుకోవడం, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన విధంగా వ్యవహరించాలన్న ఆతృత కంటే ఈ ఘటన నుంచి లాభం ఎంత పొందాలి? ఎదుటి వాళ్లకు నష్టం ఎంత చేయాలి? అన్న దాని మీద ఆత్రుత కనిపిస్తున్నది.రానున్న పది రోజులలోను ఇదే రకంగా జనం వచ్చే పరిస్థితులు ఉన్నందున, మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పిల్లర్లకే పరిమితమైన పోచమ్మ మైదాన్ మల్టిపర్పస్ కల్చరల్ కాంప్లెక్స్




## 12 ఏళ్లుగా నిర్మాణం కోసం నిరీక్షిస్తున్న సాంస్కృతిక కలల వేదిక

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ మహా నగరం కళలకు కాణాచి కళాకారులకి ఓరుగల్లు కీర్తి ప్రతిష్టలు కాకతీయుల చరిత్ర పేరిణి నృత్య ప్రదర్శన జనపదాల్ హరివిల్లు గా విరాజిల్లుతున్న గొప్ప చరిత్ర గల ఈ నగరం లో 13 సంవత్సరాల క్రితం ఇదే కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి వెనుకబడిన తరగతుల మంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య పునాదిరాయి వేసి పోచమ్మ మైదానంలో మల్టీపర్పస్ కల్చరల్ కాంప్లెక్స్ ను ఘనంగా ప్రారంభించారు.2014 జూన్ 02 న ఏర్పడిన తెలంగాణ



ప్రభుత్వంలో దానిని పట్టించుకున్న పాపాన పోలేదు కారణం పనులు పూర్తిచేస్తే కాంగ్రెస్ వారికి పేరు వస్తుందని అనుకోవచ్చు కానీ అప్పుడు కాంగ్రెస్ లో ఉన్న పెద్దలు మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వరంగల్ తూర్పు నుండి మంత్రిగా కొండా సురేఖ, మహబూబాబాద్ నుండి పోరిక బలరాం నాయక్ పార్లమెంటు సభ్యుడుగా అప్పటి రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి నగర మేయర్ గా అప్పటి మంత్రి బస్వరాజు సారయ్య ప్రస్తుతం ఎమ్మెల్సీ గా రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఇంకా అనేకమంది ప్రారంభోత్సవం భూమి పూజలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ వాదులు అధికారంలో ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం కూడ ఏడాది గడుస్తున్న దీనిపైన ఏ విధమైనటువంటి అతిగతి లేనటువంటి విషయాన్ని ప్రజలు ప్రభుత్వాల పట్ల ఉన్న నిర్లిప్తత ధోరణిని నిలదీస్తున్నారు.

### ఇంకా ఎన్నో శంకుస్థాపనలు

ఇంకా అనేక భూమి పూజలు శంకుస్థాపనలకు పోచమ్మ వేదికగా అప్పుడు ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది కానీ ఏండ్లు గడుస్తున్న వాటికి మోక్షం రాకపోవడం వెనక మార్కు రాజకీయాలు కనిపిస్తున్నాయి ఇక్కడ అభివృద్ధి చేస్తే మాకేంటి లాభం గతంలో పనులు ప్రారంభించినటువంటి వారికి ఈ పేరు వస్తుంది కాబట్టి ఆ పనులు చేయడానికి బదులుగా వారి పేరు ఉండే విధంగా మరో కొత్త పనిని ప్రారంభించుకుంటూ ఇతరుల మీద నేపము నెట్టివేస్తూ ప్రారంభించిన టువంటి పనులకు నిధులు కేటాయించకుండా గత పాలకులు ప్రారంభించిన టువంటి శంకుస్థాపనలు పనుల ప్రారంభోత్సవాలను పక్కనపెట్టి ఇంతకుముందు శంకుస్థాపన చేసినటువంటి పూర్తి చేయకుండా ఇప్పుడు ప్రారంభించిన పనులు అయిపోయే వరకు వీళ్ల కుర్చీలో ఉండని కారణంగా పనులు మధ్యలోనే ఆపివేస్తున్న కారణంగా ఏ ఉద్దేశంతో అయితే ఆ పనులు ప్రారంభించారో ఆ పనులు ఉద్దేశాల నెరవేరక ముందే వారు గద్దె దిగిపోవడం పట్ల ప్రజాధనం ప్రజలు పన్నుల చేత నడుస్తున్నటువంటి ఈ ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు కేవలం శిలాఫలకాలికే పరిమితమవుతున్నాయి ఇటువంటి సంఘటనలు అనేకం వరంగల్ లో సజీవంగా ఉన్నాయి ఇప్పటికైనా అధికార పార్టీ లో కొనసాగుతున్న పెద్దలు గతంలో ప్రారంభించిన టువంటి భూమి పూజలు శంకుస్థాపనలు పూర్తి చేసి వాటిని పిల్లర్ల వరకే పరిమితం చేయకుండా కేటాయించినటువంటి డబ్బులు ప్రజాధనం అప్పుడు చేసుకున్నటువంటి ఒప్పందాలు ఎక్కడిదాకా వచ్చాయి ఎక్కడ ఆగాయి ఎన్ని నిధులు విడుదలయ్యాయి ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయి ఆ మిగిలి ఉన్న డబ్బులను దేనికి ఖర్చు చేశారని విషయాన్ని విచారించి ప్రారంభించిన టువంటి పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వ పెద్దలు అధికారంలో ఉన్న వారి మద్దతుతో బేషజాలకు పోకుండా మొదలుపెట్టిన పనులు పూర్తి చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.



### కాళోజీ కళాక్షేత్రం తరహాలోనే

హనుమకొండ జిల్లాలో ఇటీవల ప్రారంభించిన కాలోజీ కళాక్షేత్రం మాదిరిగానే అంత పెద్దది కాకపోయినా పోచం మైదానంలో కూడా సంక్షేమ మైదానంలో శంకుస్థాపన చేసి భూమి పూజ చేసిన మల్టీపర్పస్ కల్చరల్ కాంప్లెక్స్ ను త్వరితగతిన పనులు పూర్తి చేసి వాడకంలోకి తీసుకువచ్చినట్లయితే వరంగల్ నగరంలో ఒక గొప్ప కళాపోషణకు వేదికగా మారుతుందని స్థానిక ప్రజలు కళాకారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ నాయకులు వారి వారి గ్రూపు రాజకీయాలు కాకుండా ప్రారంభించింది ఎవరైనాప్పటికీ అధికార పార్టీలో ప్రభుత్వం నడిపిస్తున్నటువంటివారుగా ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వ స్థలంలో సదుద్దేశంతో ఏర్పాటు చేసినటువంటి నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి తమ నిబద్ధత నిరూపించుకొని ప్రజాసేవకులుగా ఉండాలని లేకుంటే రాబోవు రోజుల్లో ప్రజలచే చిక్కారాలకు గురికాక తప్పదని గత ప్రభుత్వాలు చేసిన పొరపాట్లు ప్రస్తుత ప్రభుత్వం చేయకుండా ప్రజల దృష్టిలో ప్రజా పాలకులుగా ప్రజా ప్రభుత్వం పేరును సార్ధకత చేయాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు. ప్రస్తుతం మంత్రి గా ఉన్న కొండా సురేఖ తూర్పు లో పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ నిర్మాణాలు అన్యాక్రాంతం కాకుండా అసంగీక శక్తులకు నిలయం కాకుండా ప్రజల అవసరాల కోసం రాష్ట్ర మంత్రిగా వివిధ ప్రాంతాలు పర్యటిస్తూ సమీక్షలు నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాల లో బాగంగా తూర్పు లో కూడ నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించి,నగర మేయర్ గుండు సుధారాణి ,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు వాటిని పూర్తి చేస్తే ప్రజలు ఎపుడు గుర్తుంచుకుంటారని నగర ప్రజలు కళాకారులు ఆశిస్తున్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



## వన్డే క్రికెట్‌లో భారత మహిళల జట్టు జోరు

### టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై విజయం

### మూడు వన్డేల సిరీస్ 1-0తో ఆధిక్యం

**అక్షిత ప్రతినిధి :**


వన్డే క్రికెట్‌లో భారత మహిళల జట్టు జోరు కొనసాగుతోంది. సొంతగడ్డపై ఐర్లాండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో స్మృతి మంధాన సారథ్యంలోని భారత జట్టు శుభారంభం చేసింది. శుక్రవారం రాజ్‌కోట్ వేదికగా జరిగిన తొలి వన్డేలో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. టీమిండియా ఓపెనర్ ప్రతీకా రావల్(96 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 83), తేజల్ హసబ్నిస్(46 బంతుల్లో 9 ఫోర్లతో 53 నాటౌట్) హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 238 పరుగులు చేసింది. ఆ జట్టు కెప్టెన్ గబీ లూయిస్(129 బంతుల్లో 15 ఫోర్లతో 92) తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. లీహ్ పాల్(73 బంతుల్లో 7 ఫోర్లతో 59) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో ప్రియా మిశ్రా(2/56) రెండు వికెట్లు తీయగా.. టిటస్ సధు, సయలి, దీప్తి శర్మ తలో వికెట్ తీసారు. అనంతరం భారత మహిళల జట్టు 34.3 ఓవర్లలోనే 4 వికెట్లకు 241 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. కెప్టెన్ స్మృతి మంధాన(29 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 41) శుభారంభం అందించింది. ఐర్లాండ్ బౌలర్లలో అర్లెనే కెల్లీ ఓ వికెట్ తీయగా.. మాగ్యూరీ మూడు వికెట్లు పడగొట్టింది. ఇరు జట్ల మధ్య రెండో వన్డే ఆదివారం జరగనుంది. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం సొంతగడ్డపై న్యూజిలాండ్, వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లను గెలుచుకుని జోరు మీదున్న భారత మహిళల జట్టు.. హ్యాట్రిక్ సిరీస్ విజయంపై కన్నేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి భారత్‌లో జరగాల్సి ఉన్న మహిళల వన్డే వరల్డ్‌కప్ ముందు ఈ సిరీస్‌లను టీమిండియా సన్నాహకంగా వాడుకోనుంది.

# జడేజా ఔట్.. షమీ రీఎంట్రీ!

## ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ కు భారత జట్టు ప్రకటన

**అక్షిత ప్రతినిధి :**

తీవ్ర బాధను మిగిల్చిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ పరాభవం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న టీమిండియా మరో సవాల్‌కు సిద్ధమైంది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ముందుగా ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్ జనవరి 22 నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 6 నుంచి మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బరిలోకి దిగనుంది. ఈ మెగా టోర్నీకి ముందు ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌ను టీమిండియా సన్నాహకంగా వాడుకోనుంది. ఈ మూడు వన్డేల సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీకీ మరో రెండు రోజుల్లో సెలెక్టర్లు జట్టును ప్రకటించే అవకాశముంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడిన జట్టునే దాదాపుగా ఛాంపియన్స్ ట్రోఫీకి కొనసాగించే అవకాశం ఉంది. అయితే ఈ టోర్నీలో ఎవరిని ఆడించాలి? ఎవరిని పక్కనపెట్టాలనేది సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శల పాలవుతున్న సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని కొనసాగించాలా..కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలా? వన్డే వరల్డ్ కప్ తర్వాత జట్టుకు దూరమైన షమీ పూర్తి ఫిట్‌నెస్ అందుకున్నాడా? కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌లో వికెట్ కీపర్‌గా ఎవరికి అవకాశం దక్కనుంది? సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా తుది జట్టులో ఉంటాడా? అనేవి మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా మారాయి. టీ20 ప్రపంచకప్ 2024 విజయం తర్వాత పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఆఖరి ఛాన్స్‌గా ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగించే అవకాశం ఉంది. వన్డే ఫార్మాట్‌లో వారికి ఉన్న రికార్డులు, అనుభవం దృష్ట్యా ఇద్దరిపై ఎలాంటి చర్యలు ఉండవని, ఛాంపియన్స్ ట్రోఫీలో కొనసాగుతారని ఇప్పటికే బోర్డు వర్గాలు తెలిపాయి. రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగనుండగా.. అతనికి జతగా జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతున్న స్టార్ పేసర్ షమీ.. ఈ వన్డే సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్న షమీ ఫిట్‌నెస్‌ను దగ్గర్నుంచి సమీక్షిస్తున్న బీసీసీఐ మెడికల్ టీమ్.. షమీకి క్లీన్‌చిట్ ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే షమీ భారత జట్టులోకి రానున్నాడు. వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్‌ను



కొనసాగిస్తారా? కేఎల్ రాహుల్‌ను తీసుకుంటారా? అనేది మిలియన్ డాలర్ల పశ్నగా మారింది. రాహుల్ ఆట గొప్పగా లేకున్నా.. మరి చెత్త ప్రదర్శనైతే చేయలేదు. పంత్ కూడా వన్డేల్లో గొప్పగా రాణించింది లేదు. బీజీటీ ప్రదర్శన నేపథ్యంలో రిషభ్ పంత్‌కే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఇక సీనియర్ స్పిన్ ఆల్‌రౌండర్ జడేజా బ్యాటింగ్ వన్డేల్లో అంత గొప్పగా ఏం లేదు. అతని స్థానంలో అక్షర్ పటేల్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. కుల్దీప్ యాదవ్ ఫిట్‌గా లేకుంటే వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం దక్కుతుంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పేరును కూడా పరిశీలించవచ్చు. ఆసీస్ పర్యటనలో అదరగొట్టిన తెలుగు తేజం నితీశ్‌కుమార్‌రెడ్డికి కూడా వన్డే సిరీస్‌లో చోటు దక్కే ఛాన్స్ ఉంది. సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల కోటాలో హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా అతని తీసుకోవచ్చు. జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్ నుంచి రెస్ట్ ఇవ్వనున్నారు. సిరాజ్, ప్రసిధ్ కృష్ణలను కొనసాగించే అవకాశం ఉంది.

ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడే భారత జట్టు(అంచనా)

రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్/కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్/వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్/కుల్దీప్ యాదవ్, మహమ్మద్ షమీ, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్.

## బీబీఎల్ సామ్ కొన్‌స్టాస్ పేలవ ప్రదర్శన

**అక్షిత ప్రతినిధి :**

బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో.. క్రీజులో నృత్యం చేస్తున్నట్లు కదులుతూ భారీ షాట్లు బాదిన ఆ ప్లేయర్, తన జోరును కొనసాగించలేకపోయాడు. వికెట్ల వెనకాలకు ర్యాంప్ షాట్లు ఆడిన అతడు.. తాజాగా జరిగిన మ్యాచ్ లో తుస్సుమనిపించాడు. బీజీటీ సిరిస్ లో కోహ్లీ, బుమ్రా లాంటి స్టార్ ప్లేయర్లతోనే దూకుడుగా వ్యవహరించిన ఆ క్రికెటర్ తాజా మ్యాచ్ లో పేలవ ప్రదర్శన నిరాశపరిచాడు. ఆ యంగ్ ప్లేయర్ మరెవరో కాదు సామ్ కొన్‌స్టాస్. ఇటీవలే ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్ లో తన ప్రదర్శనతో పాటు కోహ్లీ, బుమ్రాతో గొడవపడి.. తన పేరు మార్మోగేలా చేశాడు. అంతర్జాతీయ అరంగేట్రంలోనే ఈ 19 ఏళ్ల కుర్రాడు తన ప్రదర్శనతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో ఫెంటాస్టిక్ హాఫ్ సెంచరీ బాది వెలుగులోకి వచ్చాడు. ఇటీవలి కాలంలో ఏ బ్యాటర్‌కు సాధ్యం కాని రీతిలో ఏకంగా బుమ్రాపై ఆధిపత్యం ప్రదర్శించాడు. అయితే ఇప్పుడు తాజాగా జరిగిన మ్యాచ్ లో ఆ దూకుడును కొనసాగించలేకపోయాడు సామ్ కొన్‌స్టాస్. ప్రస్తుతం జరుగుతోన్న బీబీఎల్ 2025లో సిడ్నీ థండర్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. తాజాగా హొబర్ట్ హరికేన్స్ తో జరిగిన మ్యాచ్ లో డేవిడ్ వార్నర్ తో కలిసి బరిలోకి దిగిన అతడు క్రీజులో ఎక్కువ సేపు నిలబడలేకపోయాడు. ఎనిమిది బంతులు ఎదుర్కొన్న సామ్ కేవలం నాలుగు పరుగులే చేసి పెవిలియన్ చేరాడు. రిలే మెరిడిత్ షార్ట్ డెలివరీ వేయగా, దాని షాట్ బాదేందుకు ప్రయత్నించాడు సామ్. కానీ బంతి నేరుగా వికెట్ కీపర్ మ్యాథ్యూ వేడ్ చేతిలోకి వెళ్లిపోయింది. దీంతో సామ్ వికెట్ ను సమర్పించుకోవాల్సి వచ్చింది. ఇక సామ్ తో పాటు ఓపెనింగ్ చేసిన వార్నర్ కూడా వెంటనే ఔట్ అయిపోయాడు. ప్రస్తుతం సామ్ కొన్‌స్టాస్ ఔట్ అయిన వీడియో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది. కాగా, బీబీఎల్ 2025 పాయింట్ల పట్టికలో సిడ్నీ థండర్ జట్టు ప్రస్తుతానికి అగ్రస్థానంలో ఉండగా, హొబర్ట్ హరికేన్స్ జట్టు మూడో స్థానంలో కొనసాగుతోంది.

# స్మాల్-మిడ్ క్యాప్‌దే హవా

## స్టాక్ మార్కెట్లలో మ్యూచువల్ ఫండ్ స్కీముల జోరు

## డిసెంబర్‌లో 14 శాతం ఎగిసిన పెట్టుబడులు

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీ స్కీముల్లోకి వచ్చే పెట్టుబడులు గత నెలలో 14 శాతానికిపైగా పెరిగాయి. డిసెంబర్‌లో రూ. 41,156 కోట్లకు చేరాయి. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం విశేషం. కాగా, చిన్న, మధ్యతరహా మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మదుపరులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో గత నెల రికార్డు స్థాయికి పెట్టుబడులు వెల్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) తాజాగా తెలియజేసింది.

### సిప్‌లు ఆకర్షణీయం


సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) మదుపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో సిప్‌ల్లోకి పెట్టుబడులు రూ.25,320 కోట్ల నుంచి రూ.26,459 కోట్లకు పెరిగాయి. దీంతో సిప్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.13.63 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో ఇది దాదాపు ఐదో వంతుకు సమానం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.66.93 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే నవంబర్ 30న ఇవి రూ.68.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, స్టాక్ మార్కెట్లు దిద్దుబాటు దిశగా వెళ్లడంతో డెట్ స్కీముల నుంచి రూ.1.27 లక్షల కోట్ల పెట్టుబడులను మదుపరులు వెనక్కి తీసుకున్నారని, దానివల్లే ఈ తగ్గుదల అని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

### ముున్ముందు అనిశ్చిత పరిస్థితులే..

సమీప భవిష్యత్తులో దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్నే చూస్తామని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని చెప్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడిగా ట్రంప్ వస్తుండటం.. మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. ప్రతీకార సుంకాలు ప్రభావం చూపవచ్చన్న అంచనాలున్నాయి. అయితే దేశీయ మదుపరులు స్టాక్స్‌లో పెట్టుబడులపట్ల ఆసక్తితోనే ఉంటారన్న అభిప్రాయాన్ని చలసాని వ్యక్తం చేశారు. సిప్ పెట్టుబడులు.. స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్టర్లకున్న ఉన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు.

### 33 న్యూ ఫండ్ ఆఫర్స్

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు డిసెంబర్‌లో మొత్తం 33 కొత్త ఫండ్లను ఆఫర్ చేశాయి. వీటి ద్వారా రూ.13,643 కోట్లకుపైగా నిధులను సమీకరించాయి. అంతకుముందు నెల నవంబర్‌లో 18 స్కీములు పరిచయమవగా, రూ.4,000 కోట్ల నిధుల సమీకరణే జరిగినట్టు యాంఫీ తాజాగా ప్రకటించింది. ఇదిలావుంటే థీమ్యాటిక్ కేటగిరీ డిసెంబర్‌లో రూ.15,331 కోట్ల పెట్టుబడుల్ని అందుకున్నది. నవంబర్‌లో ఇది రూ.7,658 కోట్లే. ఇక మిడ్‌క్యాప్ కేటగిరీలోకి రూ.5,093 కోట్లు, స్మాల్‌క్యాప్ రూ.4,667 కోట్లను పొందాయి. బడా స్కీముల్లోకి రూ.2,010 కోట్లు వచ్చాయి. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోకి రూ.640 కోట్ల పెట్టుబడులు వచ్చాయని యాంఫీ సీఈవో చలసాని చెప్పారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## హైదరాబాద్‌లో ఎలీ లిల్లీ జీసీసీ!

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఔషధ రంగ దిగ్గజం ఎలీ లిల్లీ అండ్ కంపెనీ.. హైదరాబాద్‌లో ఓ నూతన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను తెచ్చే యోచనలో ఉన్నది. ఈ మేరకు గురువారం ఇక్కడ ప్రకటించింది. 1,000-1,500 మేర అత్యంత నైపుణ్యం కలిగిన ఉద్యోగులనూ నియమించుకోవాలని చూస్తున్నది. కాగా, లిల్లీ క్యాపబిలిటీ సెంటర్ ఇండియా (ఎల్‌సీసీఐ) హైదరాబాద్‌గా ఈ జీసీసీని పిలుస్తామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్స్ డెలివరీకి ఆరంభంలో ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌లపై దృష్టి పెడుతామని, దీంతో ప్రపంచవ్యాప్తంగా లిల్లీ సామర్థ్యాలను విస్తరిస్తామని ఓ ప్రకటనలో సంస్థ వెల్లడించింది. ఎలీ లిల్లీ నిర్ణయం.. హైదరాబాద్ ప్రతిష్ఠను మరింత పెంచగలదని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.



# గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా... నియామక పత్రం అందుకున్న బడికి ఇందిరా...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



శనివారం రోజు గాంధీభవన్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు... అధ్యక్షతన సమావేశంలో జిల్లా అధ్యక్షులకు నియామక పత్రాలు ఇవ్వడం జరిగినది... అందులో భాగంగా జనగామ జిల్లాకు బడికే ఇందిరకు రెండవసారి జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియామక పత్రం అందజేసిన సందర్భంగా బడికే ఇందిర మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి నాకు సహకరించిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబకి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావుకి, జిల్లా



ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, జనగామ డిసిసి అధ్యక్షు లు కొమ్మూరు ప్రతాపరెడ్డికి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కోఆర్డినేటర్ నీలం పద్మకి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులకు మార్కెట్ గ్రంథాలయ చైర్మన్ లకు నా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరించిన మండల అధ్యక్షులు కౌన్సిలర్లకు గ్రామ శాఖ అధ్యక్షులకు మహిళా సోదరీమణులకు కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు అన్నలకు తమ్ముళ్లకు మీడియా మిత్రులకు కృతజ్ఞతలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని స్థానిక సంస్థల్లో సహకరిస్తానని తెలిపారు. జనగామ జిల్లాలో మహిళా కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీగా బంగాళ కళ్యాణి, శ్రీలత రెడ్డి, మౌనిక ముగ్గురికి రాష్ట్ర అధ్యక్షురాలు చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు.

# రామన్నపేట లో ఘోర రోడ్డు ప్రమాదం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం తుమ్మలగూడెం గ్రామానికి చెందిన జిల్లాల వెంకటేశం శుక్రవారం తన ఇంటి దగ్గర నుండి రామన్నపేట కు పని మిద భార్య భర్తలు కలిసి తమ మోటార్ సైకిల్ పై వస్తుండగా మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో రామన్నపేట లోని చేపల మార్కెట్ దగ్గరకు రాగానే వారి వెనుకాలే వస్తున్న లారీ ఆర్ జె 11జి బి 6435 డ్రైవర్ అతి వేగముగా, అజాగ్రతగా నడుపుకుంటూ వచ్చి మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా మోటార్ సైకిల్ పై వెనుకాలే కూర్చున్న భార్య సుబద్ర కింద పడిపోగా ఆమె తల పై నుంచి లారీ వెనుకాల టైర్లు వెళ్ళగా తల పగిలి అక్కడి కక్కడే చని పోయినది. బంధువుల పిర్యాదు మేరకు కేసు నమూదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని రామన్నపేట ఎస్ ఐ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు.

# కోర్టు ఏర్పాటుతో చేర్యాల ప్రాంత ప్రజలకు మేలు

## ప్రభుత్వానికి అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**చేర్యాల,జనవరి 10 అక్షిత ప్రతినిధి:**



కోర్టు ఏర్పాటుతో చేర్యాల ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగనుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు అందె బీరయ్య లు అన్నారు. పట్టణ కేంద్రంలో శనివారం జరిగే జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా సీపీఐ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులకు మండల న్యాయవాదులు పొన్నం సురేష్ కృష్ణ, గుస్క వెంకటేశం, రాజురెడ్డి లు వారికి ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చేర్యాలకు కోర్టు రావడం మంచి శుభ పరిణామం అని, పేద మధ్యతరగతి వారికి దూర ప్రాంతంలో ఉన్న కోర్టులకు వెళ్లే ఖర్చులు అధికంగా ఉండేవని ఇప్పుడు కోర్టు చేర్యాలలో ప్రారంభం అవుతుండడంతో ఖర్చులు తగ్గనున్నయని అన్నారు. నాలుగు మండలాలలో మూడు వేల కేసులకు పైగా ఉన్నాయని, నేడు ఆ కేసులు చేర్యాల ఏర్పడే కోర్టు పరిధిలోకి వస్తాయని ప్రజలకు చాలా సౌకర్యంగా ఉండడంతోపాటు ఎంతో మేలు జరుగుతుందని వారు అన్నారు. కోర్టు ఏర్పాటుకు కృషి చేసిన న్యాయవాదులు, అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం కు భూములు ఇవ్వటానికి నిరాకరిస్తున్న రైతులు

చింతలపాలెం అక్షిత ప్రతినిధి

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం కృష్ణానది నుండి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా చింతలపాలెం గ్రామ రెవెన్యూ శివారు లోని భూములు సంబంధించి సూర్యాపేట కలెక్టర్ ఇచ్చిన గెజిట్ 33/2024 లో భాగంగా చింతలపాలెం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా తమ భూముల పైప్లైన్ పోయే రైతులు అందరూ మాకు ఈ ఎత్తిపోతల పథకం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని దీనికి మా రైతులందరం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని 2013లో ఒక లిఫ్ట్ శివగంగా ఎత్తిపోతల పథకం లో భాగంగా ఎటువంటి నష్టపరిహారం



తీసుకోకుండా మా భూములు నుండి పైప్ లైన్ వేయించామని దానివల్ల 10 సంవత్సరాలుగా మా పంట నష్టపోతు వస్తున్నామని మళ్లీ కొత్త పథకం అంటూ అదే భూముల రావటం మాకు తీవ్ర అన్యాయం అని దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని ఇప్పుడు 40 మంది రైతులతో హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయంలో ఈ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకానికి వ్యతిరేకంగా వినతి పత్రాలు అందజేశామని బాధిత రైతులు తెలియజేశారు.

# సనా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు









## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు

## సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి...

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను శుక్రవారం విద్యార్థులకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హాజరై విద్యార్థినీలతో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు అన్నారు కనుమరుగైపోతున్న వివిధ పండుగల విశిష్టతను భారత గ్రామీణ సాంప్రదాయాలను నేటి తరం వారికి అందించాలని కళాశాలలో ఈ సంబరాలను నిర్వహించడం అభినందనియమన్నారు. సంస్కృతిక కళ ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేసిన తీరును ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పండుగను పురస్కరించుకొని విద్యార్థినీలకు ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోటీలో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ ,తృతీయ విద్యార్థినీలకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి బహుమతులను అందజేశారుముందుగా కళాశాల డైరెక్టర్ నౌమన్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మల్లేశ్వరి వార్డు కౌన్సిలర్ కందుల చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ నాగ ప్రసాద్, హెచ్ ఓ డి, తదితరులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# నాంపల్లి గాంధీజీ లో సంక్రాంతి సంబరాలు





**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాల్లు విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో ఆటపాటలతో విద్యార్థుల హరిదాసు వేషాధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటి ముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో పిడికలు వేసి ఆ పిడికల భస్మాని నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని చేదు జ్ఞాపకాలను పాత వస్త్రాలను భోగిమంటల్లో వేయాలని అన్నారు. అదేవిధంగా రేగు పండ్లను నీళ్లల్లో వేసి ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు ఆటపాటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, చిల్కూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ముగ్గుల పోటీలు

**చేర్యాల జనవరి 10 అక్షిత ప్రతినిధి:**



స్వచ్ఛత మన సంస్కృతి జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం, జిల్లా పంచాయతీ అధికారి సూచనల మేరకు, ఈ సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా, చేర్యాల మండలంలోని సమస్త గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా సంఘాల సహకారంతో అన్ని గ్రామాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందని చేర్యాల మండలం ఎంపీడీవో ఎండి మహబూబ్ అన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో ఈ సంవత్సరం స్వచ్ఛత పైన ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలను స్వచ్ఛత మన సంస్కృతి అనే నినాదంతో, ఈ ముగ్గుల పోటీలను జరుపుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా సాంప్రదాయ ముగ్గులతో పాటుగా స్వచ్ఛత అంశాలను ఇందులో చేర్చడం జరిగింది, ఇందులో ముఖ్యంగా పారిశుధ్యము, పరిసరాల పరిశుభ్రత పైన, వ్యర్థాల నిర్వహణ అంశాలను రంగవల్లుల ద్వారా మహిళలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేతలకు పర్యావరణహితమైన బహుమతులను (స్టీల్ బాక్సులు, స్టీల్ వాటర్ బాటిల్, మరియు ప్లేట్లు) గ్రామపంచాయతీ ద్వారా అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడానికి ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు మరియు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.



# పంచాయతీ ప్రగతి పతాక



## కేంద్ర బృందంతో ప్రగతి సమీక్ష

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీని కేంద్రం ప్రభుత్వ ప్రతినిధి జయరాజు, రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి కార్యాలయానికి చెందిన సెల్వరాజు, నజీర్ లు సందర్శించి అభివృద్ధి పనులు పరిశీలించి సమీక్షించారు. గ్రామపంచాయతీ భవనంలో జరిగిన సమీక్ష సమావేశంలో పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ బి.వెంకటరమణ చౌదరి, పంచాయతీ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్, స్వయం సహాయక సంఘాల మహిళా నేతలు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ చౌదరి పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ తిరిగి చెత్తా సేకరించి సెగ్రిగేషన్ చేసి వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేస్తున్నట్టు చౌదరి వారికి వివరించారు. చెత్తా



సేకరణలో లోపాలను గమనించిన ఆయన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబంధించిన ఇద్దరిని గ్రీన్ అంబాస్డర్గా నియమించి చెత్తా సేకరించి, ఎరువు తయారు చేసిన పక్షంలో విజయవంతం అవుతుందని సెల్వరాజ్ అన్నారు. పదవి కాలంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలపై చౌదరిని అభినందించారు. కార్యక్రమంలో ఎస్బిఎం మోహిద్, పంచాయతీ కార్యదర్శి ఎ.భద్రయ్య పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# అలాంటి పాటలే గుర్తుండిపోతాయి

సమకాలీన తెలుగు సినీరంగంలో గీత రచయిత కృష్ణకాంత్ కలం మెలోడీ గీతాలకు పెట్టింది పేరు. అర్థవంతమైన సాహిత్యంతో లోతైన భావాలను ఆవిష్కరిస్తూ ఆయన రాసిన పాటలు చక్కటి ఆదరణ పొందాయి. నేడు కృష్ణకాంత్ జన్మదినం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'గత ఏడాది రాసిన పాటల్లో 'అడిగా అడిగా' (హాయ్ నాన్న) పాట ఎంతో సంతృప్తినిచ్చింది. అణువణువు (ఓం భీం బుష్), అంబరాల వీధిలో (ఏఆర్ఎం) పాటలకు మంచి స్పందన దక్కింది' అన్నారు. ఈ ఏడాది రాసిన పాటలన్నీ చార్ట్‌బస్టర్స్ కావడం ఆనందంగా ఉందని, తెలుగుతో పాటు తమిళ, మలయాళ డబ్బింగ్ చిత్రాలకు సంగీత ప్రియుల్ని మెప్పించే పాటలు రాయడం అదృష్టంగా భావిస్తున్నానని కృష్ణకాంత్ తెలిపారు.



# డ్రాగన్ సామ్రాజ్యం

హృతిక్, తారక్ హీరోలుగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న 'వార్ 2' చిత్రం షూటింగ్ ముంబై పరిసరాల్లో శరవేగంగా జరుగుతున్నది. ఇంకొన్ని రోజుల్లో ఎన్టీఆర్ పార్ట్ కంప్లీట్ కానున్నదని బీటౌన్ సమాచారం. ఈ నెలాఖరు నుంచి ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు తారక్. ఇందులో మలయాళ హీరోలు బీజూ మీనన్, టోవినో థామస్ కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. కథానాయికగా రుక్మిణి వసంత్ ఖరారైంది. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణులు కూడా ఖరారయ్యారట. వారి వివరాలను ప్లాన్ ప్రకారం ఒక్కొక్కటిగా రివీల్ చేయాలని ప్రశాంత్‌నీల్ భావిస్తున్నారట.



# మీ ప్రేమకు సదా రుణపడి ఉంటా..

50 ఏండ్ల సినీ ప్రస్థానంపై సాయికుమార్

నటుడిగా, డబ్బింగ్ ఆర్టిస్టుగా, టెలివిజన్ ప్రజెంటర్‌గా, నిర్మాతగా దశాబ్ధాలుగా సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని కొనసాగిస్తున్న సీనియర్ యాక్టర్లలో ముందు వరుసలో ఉంటాడు సాయికుమార్. కనిపించే మూడు సింహాలు చట్టానికి, న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపాలైతే.. కనిపించని ఆ నాలుగో సింహమే రా పోలీస్.. ఈ పాపులర్ డైలాగ్ గుర్తుంది కదా.. పోలీస్ స్టోరీ సినిమాలోనిది. ఈ డైలాగ్‌ను సాయికుమార్ కాకుండా వేరే యాక్టర్ చెబితే అంతగా పాపులర్ అయ్యేది కాదేమో అంటే అతిశయోక్తి కాదు. ఒక్క డైలాగ్‌తో ఇండస్ట్రీని షేక్ చేశాడు సాయికుమార్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ ఇండస్ట్రీలో 50 ఏండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నాడు. సాయికుమార్ దేవుడు చేసిన పెళ్లి సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇచ్చాడు. ఈ సినిమా 1975 జనవరి 9న (ఇదే రోజు) రిలీజైంది.

# ఆషిఖి3పై ఎక్జయిటింగ్‌గా యానిమల్ బ్యూటీ తృప్తి డిమ్రి..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఆల్ టైమ్ ఎవర్‌గ్రీన్ ఫేవరేట్ సినిమాలు కొన్నుంటాయి. ఆ జాబితాలో టాప్‌లో ఉంటుంది ఆషిఖి. ఈ ఫ్రాంచైజీలో ఇప్పటికే ఆషిఖి 2 కూడా వచ్చిందని తెలిసిందే. అయితే ఇప్పుడిక ఆషిఖి3 టైం కూడా వచ్చేసింది. కార్తీక్ ఆర్యన్ హీరోగా ఈ సినిమా రాబోతున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్. కాగా ఈ సినిమాలో యానిమల్ హీరోయిన్ తృప్తి డిమ్రిని ఫీ మేల్ లీడ్ రోల్‌లో తీసుకోబోతున్నారని వార్తలు ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. ఈ సినిమాకు తృప్తి డిమ్రి సెటవదని భావిస్తున్న మేకర్స్ మరో భామను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారని బీటౌన్ సర్కిల్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.





# గ్లామర్‌తో మత్తెక్కిస్తున్న కరీష్మా శర్మ



# ఇప్పుడు గుర్తిస్తున్నారు

'సినిమాల్లో నటించే అవకాశం అందరికీ రాదు. అదొక గొప్ప అదృష్టం. ఉత్తమమైన కథల్ని ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకులకు గుర్తుండిపోయే పాత్రల్ని పోషించాలనుకుంటున్నా. ఏ పాత్ర చేసినా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నదే నా లక్ష్యం' అని చెప్పింది ఐశ్వర్య రాజేష్. ఆమె వెంకటేష్ సరసన కథానాయికగా నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం ఐశ్వర్యరాజేష్ పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'ఈ సినిమా నరేషన్ టైంలో నవ్వాపుకోలేపోయా. అంత గొప్పగా కామెడీ పండింది.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**చేర్యాల జనవరి 10 అక్షిత ప్రతినిధి :**

సంక్రాంతి పండుగ సందర్భంగా చేర్యాల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం పాఠశాల ఆవరణంలో మఠం దేవేందర్ రెడ్డి, డైరెక్టర్ కనకాచారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రంగురంగుల ముగ్గులను, గొబ్బెమ్మలను, భోగి మంటలతో సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిష్ణవేణి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి**



పురపాలక కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తు సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగవల్లులతో గాలిపటాలతో సంప్రదాయ ఆటలతో కనులకు కట్టినట్టుగా, గొబ్బల్లితో, హారిదాసుల వేష ధారణరణలతో సాంస్కృతిక ప్రదర్శనలతో విద్యార్థులు అలరించరు. తరగతుల వారిగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు స్కూల్ కరస్పాండెంట్ వంగూరి పాండు ప్రిన్సిపాల్ విశ్వనాథం చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగినది. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ మేనేజర్ వంగురి స్వాతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**చేర్యాల జనవరి 10 అక్షిత ప్రతినిధి:**



రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేర్యాల మండలకేంద్రంలోని రేణుక గార్డెన్ లో చేర్యాల, కొమురవెల్లి మండలాల్లోని కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని, 13నెలల కాలంలో అర్భాటామ్ తప్పా అభివృద్ధి ఏమి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్పర్సన్ అంకుగారి స్వరూప రాణి, కౌన్సిలర్లు, స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అన్ని పండుగల సాంప్రదాయాలు పిల్లలకు తెలియాలి

### ఇండస్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ



**సూర్యాపేట అక్షిత బ్యూరో**

భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలు జరుపుకుంటున్న అన్ని పండుగల గురించి విద్యార్థిని విద్యార్థులకు చిన్న వయసు నుండి తెలియాలని ఉద్దేశంతో పాఠశాలలో పండుగలను నిర్వహిస్తున్నామని ఇండస్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో సంప్రదాయానికి సంబంధించిన పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట చౌరస్తాలో ధర్నా...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని దుర్గమ్మ గుడి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కొందరు వ్యక్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా... ఏడి సర్వేర్ గ్రామపంచాయతీ అధికారులకు గ్రామ ప్రజలకు సమాచారం అందించకుండానే...?సర్వే చేయడం సబబు కాదని ఏడి చేసినా సర్వేను రద్దు చేయాలని... దుర్గమ్మ గుడికి కేటాయించిన గ్రామపంచాయతీ స్థలాన్ని గుడికి పరిమితం చేయాలని బచ్చన్నపేట మండల కేంద్రంలో అఖిలపక్షాల పార్టీల ఆధ్వర్యంలో రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొని బాలకిషన్ గౌడ్, వద్దేపల్లి మల్లారెడ్డి, జిల్లా సందీప్, కోడూరి మహాత్మ చారి, పులిగిల్ల చందు, దిడిగా రమేష్, అఖిల్ మాల, గుర్రం బాలరాజు, కర్రె నరేష్, గోలి బుచ్చిరాజు, రాగిరి సత్యనారాయణ, లక్ష్మయ్య, దేవరకొండ మల్లేష్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



# 26 నుంచి రైతు భరోసా

- 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'
- సాగుయోగ్యమైన భూమికి మాత్రమే రైతుభరోసా
- అనర్హులకు పథకాలు అందకుండా చూడాలి
- ప్రభుత్వ పథకాలకు పూర్తి బాధ్యత మీదే
- ప్రజల్లోకి వాటిని సక్రమంగా తీసుకు వెళ్లాలి
- గ్రామసభలు నిర్వహించి పక్కగా అమలు చేయాలి
- అభివృద్ధి,సంక్షేమం మాకు రెండు కళ్లు
- కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్,**

ఈనెల 26 నుంచి రైతుభరోసా, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. పథకాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. నాలుగు పథకాల అమలుపై రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామసభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించాలని.. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు కలెక్టర్లతో జరుగుతోన్న సమావేశంలో సీఎం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పనితీరును మరింత మెరుగుపరుచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని గతంలోనే ఆదేశాలు ఇచ్చాం.. కానీ కొంతమంది ఇంకా ఆఫీసులలో కూర్చునే పనిచేయాలని భావిస్తున్నారని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది.. మీ పని తీరును మరింత మెరుగుపరుచుకోవాల్సిన స్ఫూర్తిని నింపండని చెప్పారు. సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోండి.. జనవరి 26 తరువాత తాను ఆకస్మిక తనిఖీలు చేస్తానని అన్నారు. నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి కలెక్టర్లను హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు ప్రధాన



'ఈ నెల 26 తర్వాత జిల్లాల్లో పర్యటిస్తాను. అన్ని జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేస్తా. సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా చెల్లించాలి. పంట వేసినా.. వేయకపోయినా.. సాగుయోగ్యమైన భూమికి రైతు భరోసా ఇవ్వాలి. అనర్హులకు ఇవ్వొద్దు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటించి అనర్హులను గుర్తించాలన్నారు.. సాగు యోగ్యం కాని భూములను గుర్తించి మినహాయించాలి. స్థిరాస్తి భూములు, లేఅవుట్లు, నాలా కన్వర్షన్, మైనింగ్, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులకు సేకరించిన భూముల వివరాలను సేకరించాలి. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులను క్రోడీకరించుకోవాలి. గ్రామాల మ్యాప్‌లను పరిశీలించి క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకోవాలి. వాటిపై గ్రామ సభల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదని సీఎం వివరించారు. ఈ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తోందని.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన కులగణన సర్వే 96 శాతం పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని అన్నారు. కలెక్టర్ల పనితీరే ప్రభుత్వ పనితీరుకు కొలమానం అని తెలిపారు. కలెక్టర్లు తమ అవసరం ఉందని చెప్పారు. మరోవైపు.. వ్యవసాయ యోగ్యం కాని భూములకు కూడా గతంలో రైతు పెట్టుబడి సాయం అందించారు.. అనర్హులకు రైతు భరోసా ఇవ్వొద్దని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో వెళ్లి అనర్హులను గుర్తించాల్సిందే.. భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలన్నారు. రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నాం.. తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని సీఎం కలెక్టర్లకు చెప్పారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు అర్హుల జాబితాను ఇంఛార్జ్ మినిస్టర్ కు అందించాలని సీఎం చెప్పారు. ఇంఛార్జ్ మినిస్టర్ ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలన్నారు. జనవరి 26న అంత్యంత ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేయబోతున్నాం.. ఇందుకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందని, గొప్పగా పనిచేస్తున్నదన్న నమ్మకం ప్రజలకు కలిగించాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నెలలో ఒక్కసారైనా హాస్టల్స్ విజిట్ చేసి రాత్రి బస చేయాలని తెలిపారు. మహిళా అధికారులు బాలికల హాస్టల్స్‌కు వెళ్లి అక్కడి విద్యార్థుల్లో పథకాలను ఈనెల 26వ తేదీ నుండి అమలుచేయాలని నిర్ణయించామన్నారు. భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ.. రాష్ట్రంలోని పేదలకు మేలు చేయాలన్న భావనతో విస్తృతంగా చర్చించిన మీదటే.. ఈ పథకాలను అమలు చేయాలనే నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే.. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామని.. ఈ పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యం తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికను, ప్రతీ ఉమ్మడి జిల్లాలో ఇంఛార్జి మంత్రులు ఇందిరమ్మ కమిటీలతో చర్చించిన మీదటే చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రస్తుతం నిర్ణయించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వివరాలను ప్రతీ గ్రామంలో ఫ్లెక్సీల ద్వారా ప్రకటించాలని అన్నారు. ఇప్పటికే, రాష్ట్రంలో రూ.22000 కోట్ల రైతు రుణ మాఫీలను చేశాం.. ఈ వివరాలను కూడా ప్రతీ గ్రామంలో ప్రకటించాలని తెలిపారు. ఈ నాలుగు పథకాలను సంబంధించి సవివరమైన మార్గ దర్శకులతో ఉత్తర్వులు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్దిదారులను ఎంపిక చేయాలి.. ఈ పథకాలపై జిల్లాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

# ముక్కోటి పూజలు





## బత్తుల దంపతుల పూజలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని వివిధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక హౌసింగ్ బోర్డు శ్రీ వేంకేశ్వరస్వామి దేవాలయం, గీతా మందిర్ లో ప్రత్యేక పూజలు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సతీమణి మాధవి నిర్వహించి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరుతూ ప్రజలకు, బిఎల్ఆర్ బ్రదర్స్ కి ముక్కోటి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. మిర్యాలగూడ మండలంలోని అనంతపురం గ్రామంలో గుట్ట మీద కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణం వెంకటేశ్వర స్వామి దేవస్థానం, సరస్వతి అమ్మవారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఉత్తరధార దర్శనానికి ప్రజలు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమాలన్నింటికీ తెల్లవారుజాము 4 గంటల నుంచి ఆలయ ధర్మకర్త డాక్టర్ టి.శరత్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. సరస్వతి దేవాలయంలో అక్షరాభ్యాసాలు విశేషంగా జరిగినాయి. కార్యక్రమాలలో మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ, గ్రామ కార్యదర్శి గాయత్రిరెడ్డి బొప్పన రామకోటేశ్వరరావు ఈఓ కాటూరి రామచంద్రప్రసాద్, జయశంకర్, రామ్మూర్తి, శ్రీనివాస్, వెంకయ్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారుశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ఈదులగూడలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఈదులగూడ పరిసర ప్రాంత ప్రజలు తెల్లవారు జామున భక్తి శ్రద్ధలతో ఎంతో వైభవంగా గోదారంగనాద స్వాములను 16, 5, 4 వార్డుల కౌన్సిలర్లు బండి యాదగిరి రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మ వెంకన్న పూజించారు. మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి సతీసమేతంగా వెళ్ళి హౌసింగ్ బోర్డు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, గీతా మందిర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరుతూ ప్రజలకు ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి
శనివారం, 11 జనవరి 2025 | పేజీలు : 8

### క్రమబద్ధీకరించుకోకుంటే మూడింతల పన్ను



వార్త 8లో

# దాతల తోడ్పాటు అభినందనీయం

## సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**
ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులైన దాతల సంక్షేమ అభివృద్ధి పనులు చేయడం అభినందనీయమని స్థానిక సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అన్నారు. దాతల సహకారంతో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టై, బ్యాడ్జి, బెల్టుల పంపిణీ, పాఠశాలలో మిని గ్రీన్ గార్డెన్ సబ్ కలెక్టర్ అమిత్ ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాన్ని కల్పిస్తుందన్నారు. దాతలు ముందుకొచ్చి పాఠశాలకు సహకరిస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని చదువుకోవాలని, ...మిగతా 2లో



### జెంజె హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు

వార్త 8లో



### తెలుగు సంప్రదాయాలతో సంక్రాంతి పండగ

వార్త 8లో

# నిందితుడి అరెస్టు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**
బస్సు డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు టూ టౌన్ సిఐ పి.నాగార్జున శుక్రవారం విలేఖర్లకు తెలిపారు. గత డిసెంబర్ 18న మిర్యాలగూడ ఆర్టీసీ బస్ స్టేషన్ లో హైదరాబాదు- మిర్యాలగూడ ఆర్టీసీ బస్సు స్టేషన్ ప్లాట్ ఫాం-3 మీదకు బస్సు డ్రైవర్ గండికోట శ్రీనివాస్ ప్రయాణీకులను తీసుకెల్లెందుకు బస్సు తీసుకువస్తుండగా ప్లాట్ ఫాం మీద నూనావత్ అఖిల్ తన బైక్ ని అడ్డంగా పెట్టగా, సదరు బస్ డ్రైవర్ ప్రక్కకు తీయమన్నం దుకు డ్రైవర్‌ను దుర్భాషలడుతూ వి ధులకు ఆటంకం కలిగించి దాడి చేసి తీవ్రంగా గాయపరచిన నునావత్ అఖిల్ ను శుక్రవారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారని టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగర్జున తెలిపారు. ఎస్ఐ రాంబాబు, పిసిలు లక్ష్మణ్, సమద్ లు రైటర్లు అక్బర్, రామకృష్ణ, నరేష్ పాల్గొన్నారు.





వార్త 2లో

### కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక



### కనుల పండుగగా శ్రీనివాసుడి కళ్యాణం..

వార్త 8లో

# కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక

**20న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన**

**విమానాశ్రయం ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు**

**మారనున్న జిల్లా రూపురేఖలు**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల వెల్లడి**

**భద్రాద్రి /అక్షిత బ్యూరో :**

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తధ్యమని ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం చుంచుపల్లి సుజాతనగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖలో వివరించారు. అలాగే త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలంకోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా చొరవ చూపాలని కోరారు.

**20 న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన**

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా పర్యాటకపరంగా పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం మరియు అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

## దాతల తోడ్పాటు అభినందనీయం




(మొదటి పేజీ తరువాయి)

పాఠశాల విద్య కీలకమైనదని ఐక్యతకోసం టై, బ్యాడ్జి, బెల్టులు అందించిన ప్రధానోపాధ్యాయునికి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులలో అన్ని రకాల అభివృద్ధి క్రమశిక్షణకు మారుపేరు అని అన్నారు. సహకరించిన దాతలు జి.బేబి రాణి రెండు మోటార్లు రూ.40,000లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె. కృష్ణకాంత్ నాయక్ గేట్ ఏర్పాటుకు, రూ.16,000లు టై, బ్యాడ్జీ, బెల్టులు కోసం సూర్య రామారావు డయోగ్నస్టిక్ కుర్ర కాంతి-కృష్ణ కాంత్ నాయక్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆర్థో, సంయుక్తంగా రూ.45,000లుజిహెచ్ఎం కే.పరశు రాములు, ఎస్ఎ ఎం.శారదబాయి, పిడి బి.జనార్దన్ రెడ్డి రూ.15000ల మైక్ బహూకరించారు. గుడపురి లక్ష్మణ్, కన్నెబోయిన వెంకటేశ్వర్లు వాకర్స్ అసోసియేషన్ ద్వారా 50 మొక్కలు జిగాంధీ వినాయక హాస్పిటల్ 5000 గార్డెన్ ఫెన్సింగ్,పాఠశాలలో నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులు జానయ్య, లక్ష్మయ్య, స్వామి, మీనా, జంగయ్య, భవాని మినరల్ ప్లాంట్ రిపేర్ కొరకు రూ.30,000లు బహుకరించారు. వారందరిని సబ్ కలెక్టర్ ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంఈఓ ఎల్.బాలునాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు ఎల్.రవినాయక్, ఎం.నర్సిరెడ్డి, ఏఏపిసి చైర్మన్ భవాని, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్ నాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్ బేగం, థావుర్యా, సంతోష్, అనిత జ్యోతి, ధనలక్ష్మీ, అశ్విని, స్పందన, వెంకటరమణారెడ్డి, బెబి రాణి, వినోద, కాంతయ్య, కరుణాకర్, పద్మావతి, జానయ్య, లక్ష్మయ్య, జంగయ్య, స్వామి, మీనా, భవాని, సీమా, నస్రీన్, ధనమ్మ, పేరయ్య, లక్ష్మీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్తమాల ప్రసాద్ కి ఆత్మీయ సన్మానం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైన ముత్తమాల ప్రసాద్ కి ఖమ్మం రిషి గ్లోబల్ ఇనిస్టిట్యూట్ లో మాల మహానాడు రాష్ట్ర కో కన్వీనర్ ముఖ్య అతిధి పల్లా రాజశేఖర్ అడ్వకేట్ ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్రి ప్రకాష్ అడ్వకేట్ అధ్యక్షతన ఘనంగా సన్మానోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ ప్రసాద్ ఉద్యోగం రిత్యా యూనియన్ పరంగా ఎంతో కష్టపడి అంచేల%శీ%చెలుగా రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్షులు గా ఎదుగుతూ సామాజిక స్ఫూర్తి తో పనిచేస్తూ ఉద్యోగుల సమస్యల పై



నిరంతరం పోరాడుతున్నారు అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో జంగం లక్ష్మణ్ రావు రెంటాల ఆనంద్ గుడిపుడి కృష్ణ దాసరి శ్రీనివాస్ కరాటే వేణు కుమ్మరి వీరబాబు వరికూటి మోహన్ కనపర్తి సంజీవరావు అంజి ఆమదాల ఉపేందర్ దుంపల హరీష్ కొట్టె సాయిలు నాగండ్ల జగన్ గండమళ్ళ అశోక్ జమ్మి వీరబబాబు తదితరులు పాల్గొన్నారు.

## శాలిగౌరారంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**శాలిగౌరారం, అక్షిత న్యూస్ :**

శాలిగౌరారం లోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వెళ్లి భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. ఆలయంలో లోని ఉత్సవ విగ్రహాలను శాలిగౌరారం లోని పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు ఇంటింటా హరతులు ఇచ్చారు. శాలిగౌరారం గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ గురిజాల వెంకటేశ్వర్లు-రమాదేవి దంపతులు లక్ష రూపాయల వ్యయం తో పల్లకిని చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు శేషం రత్నమాచార్యులు, శేషం జగన్ మొహనా చార్యులు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు,జిల్లా యాత్ కాంగ్రెస్ ఉపాదక్షులు వడ్లకొండ పరమేష్ గౌడ్ దంపతులు,మాజీ ఎంపీటీసి దంపతులు జోగు సైదమ్మ-శ్రీనివాస్,శ్రీమన్నానారాయణ స్వామి మాలదరులు, భక్తులు పాల్గొన్నారు



## సంక్రాంతి పండుగ విశిష్టతను ముగ్గుల రూపంలో తెలియజేస్తున్న ఉషోదయ విద్యార్థులు

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో ఉషోదయ విద్యాలయం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ప్రతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ విద్య బోధనలతో పాటు దేశ ,రాష్ట్ర సాంస్కృతిక సాంప్రదాయాలపై విద్యార్థులకు మక్కువ ఏర్పడేలాగా ప్రతి పండుగ కి తగిన విధంగా ఆయా కట్టుబాట్లలో విద్యార్థులకు చిన్ననాటి నుంచే సాంప్రదాయాలను అలవర్చుకుంటూ పూర్వీకుల నుండి వచ్చే సంప్రదాయాలను నేటితరం మర్చిపోకుండా ఉండాలని





పాఠశాలలో ప్రతి సంవత్సరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి వీటిలో పండగ విశిష్టతను తెలియజేస్తూ ముగ్గులు వేసిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది . కార్యక్రమంలో ఉషోదయ విద్యాలయం కరస్పాండెంట్ ఉపాధ్యాయులు చింత్ర్యాల ఏడుకొండలు ,టీచర్లు, పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు 18 వేల వేతనం ప్రకటించాలి



## ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి.

**ములుగు అక్షిత బ్యూరో,**

గ్రామాల్లో అందరికీ అన్ని రకాల ఆరోగ్య సేవలు అందించే ఆశాలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వచ్చే బడ్జెట్ సమావేశాల్లో కనీస వేతనం 18 వేల రూపాయలు ప్రకటించాలని జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, ఆశా జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ నుండి క్యాంప్ ఆఫీసు వరకు ర్యాలీగా బయలుదేరారు. ఈ క్రమంలో పోలీసులు మధ్యలో అడ్డుకోవడంతో, మార్గమధ్యలోనే మంత్రి సీతక్క పిఏ విజయ్ కుమార్ ను తీసుకుని వచ్చి అక్కడే వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుండె బోయిన రవిగౌడ్, నీలాదేవి మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు నిర్దిష్టమైన వేతనం కచ్చితంగా 18 వేలు జీతం ప్రకటించాలని కోరారు. ఎ ఎమ్ సి టార్గెట్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సర్వే డబ్బులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించక పోతే వేతనం ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కనక లక్ష్మి, సుభద్ర, రాధా, సుగుణ, పూర్ణ,కవిత, సుజాత, సహిదా తో పాటు 200 మంది ఆశాలు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉండాలి



**ములుగు అక్షిత బ్యూరో,**

కల్లు గీత కార్మికుల హక్కులకోసం రాజకీయాలకు అతీతంగా గీత కార్మిక సంఘం పోరాటం చేస్తుందని అడిషనల్ ఏ ఆర్ ఎస్పీ సదానందం గౌడ్ అన్నారు. ములుగు బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె జి కె ఎస్ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడుతూ కల్లు గీత కార్మిక సంఘం గత 67 సంవత్సరాలనుండి గీత కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి గీత కార్మికునికి టూ వీలర్ బైక్ ఇవ్వాలని యాభై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ ఇవ్వాలని, ఏజెన్సీ లో అనాదిగా వృత్తి చేస్తున్నా సోసైటీ లను పునరుద్దరణ చేయాలనీ జిల్లా కేంద్రం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ, జిల్లా కేంద్రం లో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ సుదీర్ కుమార్, ఎస్ ఐ రామకృష్ణ గౌడ్ టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య గౌడ్, బీసీ అధికారి పొన్నం మానస గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, రంగు సత్యనారాయణ గౌడ్, మోడెం రమేష్ గౌడ్, బుర్ర జనార్దన్ గౌడ్ చావుగాని స్వప్న గౌడ్, విజయ్ గౌడ్, తిరుపతి గౌడ్ తో పాటు 35 మంది గౌడ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా రేష్మ, కార్యదర్శిగా చెరుకు సుమలత





**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొమురవెల్లి మండలంలోని గౌరయపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రేష్మ, మరియు అయినా పూర్ గ్రామానికి చెందిన చెరుకు సుమలతను నియమించారు. ఈ మేరకు గాంధీభవన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా రేష్మ, మరియు చెరుకుసుమలత,లు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రేష్మ,సుమలతలు మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో గల్లీ నుంచి రాష్ట్ర రాజధాని వరకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంతన కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సంఘాల్లో పని చేస్తున్న వారు కాంగ్రెస్ పార్టీలో పని చేసేందుకు ముందుకు రావాలని విజప్తి చేశారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రియాశీలకంగా దేశం కోసం, ధర్మం కోసం ప్రజా సమస్యల సాధన కోసం ఎల్లప్పుడు పని చేసేందుకు ఉంటానని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. తన పదవికి శక్తివంచన లేకుండా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడుతనని సూచించారు. పార్టీలో క్రమశిక్షణగా పనిచేస్తున్న తమను గుర్తించి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం సంతోసంగా ఉందన్నారు. తమకు ఈ పదవి రావటానికి కృషిచేసిన జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, పార్టీలోని ప్రతిఒక్కరి కృతజ్ఞతలు తెలియాజేశారు.

# విస్డం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు





**పర్వతగిరి అక్షిత ప్రతినిధి**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విస్డం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. దీనిలో భాగంగా తెలుగు ప్రజలు జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ వివరించారు. పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రంగవల్లి మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి, మొదటి ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు మరియు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. విద్యార్థినిలు వివిధ రకాలైన రంగులతో, గొబ్బెమ్మలతో సంక్రాంతి విశిష్టతను తెలిపే ముగ్గులు వేయడం ఆకట్టుకుంది,పిల్లలు హరిదాసు వేషధారణతో అలరించారు. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, శ్రీనివాస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు..









**కోదాడ అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కనుమరుగైపోతున్న వివిధ పండుగల విశిష్టతను భారత గ్రామీణ సాంప్రదాయాలను నేటి తరం వారికి అందించాలని కళాశాలలో ఈ సంబరాలను నిర్వహించామన్నారు. సంస్కృతిక కళ ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పండుగను పురస్కరించుకొని విద్యార్థినీలకు అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేసామని కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు సైతం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధులు జైపాల్ రెడ్డి, పాండురంగ ప్రసాద్, భూపతిరావు, వివిధ భాగాల అధిపతులు, బోధన, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

# యస్ వి ఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు..



**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

మండల కేంద్రంలోని స్థానిక యస్ వి ఆర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుండి సంక్రాంతి సెలవు లను ప్రకటించిన నేపథ్యంలో ప్రిన్సిపాల్ కాసాని ఉపేందర్ ఆధ్వర్యంలో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో హరిదాసు, గంగిరెద్దు, వివిధ సాంప్రదాయ పద్ధతులలో వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులచే ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ మాట్లాడుతూ రైతులు భోగి భాగ్యాలతో సకల సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దకాపర్తిలో ఘనంగా నగర సంకీర్తన , భజన .

**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో**

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో క్రోధి నామ సంవత్సరము ధనుర్మాసం వైకుంఠ ఏకాదశి శుక్రవారం సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులలో నగర సంకీర్తన , భజన కార్యక్రమం అంగరంగా వైభవంగా హరిహర భక్త భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని ధనుర్మాసం సందర్భంగా ప్రతి ఒక్కరూ




తమ తమ పరిష్కరం కోసం భక్తి శ్రద్ధలతో మనస్సు ఏకాగ్రతను , దైవ చింతాన అలవర్చుకోవాలి కోరారు. గ్రామంలోని ఉమామహేశ్వర దేవాలయంలో తెల్లవారు జామున పూజలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో పెద్దకాపర్తి హరిహర భక్త మండలి సభ్యులు గుజ్జరి యాదగిరి , మోర రాములు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడుగా పాగర్తి సుధాకర్

ఖమ్మం /అక్షిత బ్యూరో :



భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షుడిగా కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన పాగర్తి సుధాకర్ నియామకమైనారు. బిజెపి పార్టీలో నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా ఆ తర్వాత తాత్కాలిక మండల అధ్యక్షుడిగా పనిచేశారు. ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలం నుండి అత్యధికంగా బిజెపి పార్టీ సభ్యత్వాలు చేపించి జిల్లా రాష్ట్ర నాయకుల మన్ననలు సైతం పొందారు. దీంతో నిన్న ప్రకటించిన మండల అధ్యక్షులు జాబితాలో నేలకొండపల్లి అధ్యక్షులుగా నియమితులైనారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల బాధ్యతలు అప్పగించిన జిల్లా రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికలలో మండలంలో ప్రతి చోట పోటీ చేస్తామని బిజెపి పార్టీ సత్తా చూపిస్తామని తెలిపారు.

# జనవరి 11న (నేడు) శ్రీ వడ్డే ఓబన్న జయంతి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ప్రభుత్వం శ్రీ వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమాన్ని జిల్లా వెనకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జనవరి 11 శనివారం రోజున కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నందున జనగామ జిల్లా వడ్డెర కుల సంఘాల ప్రముఖులు, సభ్యులు ప్రజలు హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాన్ని పాటించాలి...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణములోని ఆసుపత్రులు/ల్యాబ్ లు, తదితర వాటి నిర్వహణ పై డీఎంహెచ్ఓ డా.కె. మల్లిఖార్జున రావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, రిజిస్ట్రేషన్ లేకుండా “ ఓ ప్రైవేటు ల్యాబ్ ను... జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ లో నిర్వహిస్తున్న ల్యాబ్ ను తనిఖీ చేయగా, పర్మిషన్ లేకుండా గత కొంత కాలముగా నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించి, సుమారు 100 రకాల పరీక్షలు కొరకు రక్త పరీక్షలు, స్కానింగ్, ఈసీజీ, ఎక్స్రే, తదితర పరీక్షల కొరకై బోర్డులు పెట్టిన విధానాన్ని పరిశీలించి, చట్టవిరుద్ధంగా నడుస్తున్నందున ల్యాబ్ ను సీజ్ చేయడం జరిగింది అన్నారు... ఇకనైనా అనుమతి లేని సెంటర్లు... ఏవైనా ఉంటే మూసివేయడం జరుగుతుందని, తప్పనిసరిగా అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే సేవలు అందించాలని ఆయన సూచించారు. జిల్లాలోని ఏవైనా డెంటల్ క్లినిక్ లు/ఆసుపత్రులు/పాలీక్లినిక్ లు/ఫిజియోతెరఫి సెంటర్ లు/లాబరేటరీలు, మొదలైన వైద్య సేవలు అందిస్తున్న ఎలాంటి ఎస్టాబ్లిష్మెంట్స్ అయినా గాని, 2010 ప్రకారం ఖచ్చితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, లేనట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఆసుపత్రుల్లో వైద్య సేవలు... క్లినికల్ యాక్ట్, 2010 ప్రకారం నడుచుకోవాలని, లేనట్లైతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# కోదాడలో విజయ టెక్స్ టైల్స్ ప్రారంభం





కోదాడ అక్షిత ప్రతినిధి

వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలందించినప్పుడే వ్యాపారానికి వన్నె తీసుకొస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన విజయ టెక్స్ టైల్స్ షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ నుంచి హైదరాబాద్, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలోనే అందరికీ అందుబాటులో ఉండేలా ఆకర్షణీయమైన డిజైన్ల వస్త్రాలతో ఏర్పాటుచేసినందుకు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. నమ్మకంతో, నాణ్యమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డాక్టర్ సుబ్బారావు, చిలకమూడి విజయ్ కుమార్, శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, రామినేని లక్ష్మీనారాయణ, చిలకమూడి రవి కిరణ్, సుంకరి బిక్షం, ధనుంజయ రావు, మల్లేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జేసీ కృష్ణ చేతుల మీదుగా తెలంగాణ కెరటం క్యాలెండర్ల ఆవిష్కరణ



ఖమ్మం /అక్షిత బ్యూరో :

ప్రముఖ విద్యావేత్త పలు సంస్థల అధినేత ఆర్జేసీ కృష్ణ చేతుల మీదుగా ప్రముఖ తెలుగు దిన పత్రిక తెలంగాణ కెరటం నూతన సంవత్సరం (2025) క్యాలెండర్లను శుక్రవారం ఆయన ఛాంబర్?లో ఆవిష్కరించారు.పత్రికలు ప్రజా స్వామ్యానికి పట్టుకొమ్మలని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు దోహదపడాలని పేర్కొన్నారు. ప్రజా స్వమ్యంలో నాల్గవ స్థంబంగా పత్రికా వ్యవస్థ పనిచేయాలని రాజకీయాలకు అతీతంగా వార్తలు రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐటీ కళాశాల ప్రిన్సిపాల్? డాక్టర్? రాజ్?కుమార్? అకాడమిక్? డైరెక్టర్? జి. ప్రవీణ్? కుమార్? టీవీ4 రిపోర్టర్? నాగరాజు తెలంగాణ కెరటం ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరును ఆన్లైన్లో క్యూ ఆర్ కోడ్ స్కాన్ ద్వారా తెలియజేయండి

## జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్.







సంగారెడ్డి జనవరి 10 అక్షిత బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, పనితీరు, అవలంబిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలపై ప్రజా అభిప్రాయ సేకరణకు గాను తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ డీజీపీ కార్యాలయంలో క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరించడం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో పోలీస్ శాఖ, పనితీరు, అవలంబిస్తున్న సేవలపై ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కాల్స్ ద్వారా ప్రజల అభిప్రాయాన్ని సేకరించేవారు, కానీ ఈ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి నేరుగా పోలీసుల వ్యవహార శైలి ఎఫ్.ఐ.ఆర్ నమోదు, ఈ చాలన్, మీ సేవ అప్లికేషన్స్ పాస్పోర్ట్ వంటి తదితర అంశాలపై ప్రజల అభిప్రాయాన్ని తెలియజేయడానికి గాను కోడ్ అందుబాటులో ఉంటుందని, స్వేచ్ఛగా ఈ క్యూ ఆర్ కోడ్ ద్వారా మీ అభిప్రాయాన్ని తెలియపరచవలసిందిగా జిల్లా ఎస్పీ కోరారు. మీ అభిప్రాయాలకు విలువ నిచ్చి మరిన్ని ఉత్తమ సేవలు అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీజే క్యాలెండర్ ఆక్స్ఫర్డ్ స్కూల్ కు అందచేసిన ఎంపిజే బృందం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

మూవెమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజే ) 2025 క్యాలెండర్ ని ఖమ్మంలోని ఆక్స్ఫర్డ్ యాజమాన్యం జాఫర్ మతీన్ కి జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్ అందచేశారు.ఈ సందర్భంగా మతీన్ మాట్లాడుతూ శాంతి న్యాయం కోసం పనిచేసే ఎంపిజే వంటి సంస్థల అవసరాలు ప్రస్తుత సమాజానికి అవసరమని అన్నారు.ఎంపిజే సభ్యులు డాక్టర్ అన్వర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఎంపిజే క్యాలండర్ ను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం కోశాధికారి ఎండి హకీమ్ కార్యదర్శి రాజబాల్లి సహాయ కార్యదర్శి రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



# కొమ్మాయిగూడెం వాసికి పూణేలో డాక్టరేట్

## - నిరుపేద కుటుంబానికి దక్కిన గౌరవం

రామన్నపేట అక్షిత ప్రతినిధి

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలోని నిరుపేద గౌడ కుటుంబానికి చెందిన విద్యార్థి వీరమళ్ళ లింగస్వామి గౌడ్ కి విద్యాపీట్ యూనివర్శిటీ పూణే వారు డాక్టరేట్ ప్రకటించారు. ఎంఎస్సీ పిహెచ్డీ (అనాటమి)లో చేసిన పరిశోధనకు గుర్తింపు లభించింది. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామం గౌడ కులానికి చెందిన వీరమళ్ళ లింగస్వామి తండ్రి శివయ్య పేదరికం నుండి వచ్చాడని చిన్నప్పటి నుండి తల్లి కష్టపడి చదివించిందని, తన తల్లి కష్టానికి తగు ఫలితంగా చదివి ఈరోజు అనాటమీలో " మోకాలి కీలు" దానిలో ఉన్నటువంటి వివిధ లిగమెంట్స్ మెనిస్కస్ లపై చేసినటువంటి పరిశోధనలకు గాను డా:డి.వై పాటిల్ విద్యాపీట్ యూనివర్శిటీ పూణే, మహారాష్ట్ర వారు గౌరవ డాక్టరేట్ ను అందచేశారు. వారు ప్రాథమిక విద్యను కొమ్మాయిగూడెంలో, హైస్కూల్ విద్యాభ్యాసము ను ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేటలో, డిగ్రీ విద్యను నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్గొండ లో, పీజీ విద్యను కామినేని మెడికల్ కాలేజీ నార్కట్ పల్లి లో పూర్తి చేసారు. పీహెచ్డి ని డా:డి.వై పాటిల్ విద్యాపీఠ్ లో పూణేలో చేసారు. ప్రస్తుతం నీలిమ మెడికల్ కాలేజీ హైదరాబాద్ లో ప్రొఫెసర్ గా ఎంబిబిఎస్ విద్యార్థులకు మెడికల్ అనాటమీ భోధించుచున్నారు.



ఎక్కడో మారుములన ఉన్న గ్రామం పేరు ను రాష్ట్రాల దాటిన యూనివర్సిటీలలో తెలిసే విధంగా చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన లింగస్వామి గౌడ్ కి డాక్టరేట్ గౌరవం లభించడంతో కుటుంబ సభ్యులు, గ్రామప్రజలు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు.

# మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య







**నర్సంపేట అక్షిత ప్రతినిధి :**

నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవవనంలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ కో ఆర్డినేటర్ ఈదునూరి రమేష్ అధ్యక్షతన ఎఫ్.ఎం.ఎం సంఘీక సేవా సంస్థ సహకారంతో నెక్కొండ మండల నిరుపేద మహిళలకు మగ్గం వర్క్ పైన ఉచితంగా ఇచ్చు శిక్షణ కేంద్ర ప్రారంబోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిధులుగా ఎఫ్.ఎం.ఎం సంఘీక సేవా సంస్థ వరంగల్ డైరెక్టర్ సిస్టర్ సహాయ మరియు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య విచ్చేసారు. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లావణ్య మాట్లాడుతు నెక్కొండ మండల మహిళలకు శుభాకాంక్షలు ముఖ్యంగ ఇట్టి మగ్గం వర్క్ శిక్షణ 45 రోజుల పాటు ఉంటుంది కాబట్టి ఈ యొక్క శిక్షణను ప్రతిఒక్కరు కాల వ్యవదిలో ఏకగ్రతతో శ్రద్ధగా నేర్చుకొని అనంతరం ప్రస్తుత కాలంలో మార్కెట్ లో డిమాండ్ ఉన్న మగ్గం వర్క్ పైన స్వయంగ ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ఆత్మగౌరవంతో జీవించాలని, మహిళా సాధికారత సాధించి మిగతా మహిళా లోకానికి ఆదర్శంగ నిలవాలని ఆమే కోరారు. సొంతంగ లేదంటే ఒక గ్రూపుగా ఏర్పాటు అయి ఒక కుటీర పరిశ్రమను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. మేము ఇచ్చే నలభై ఐదు రోజుల పాటు శిక్షణ అనంతరం ప్రతి సభ్యురాలికి విలువైన సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు ఉపాధి మార్గాలు చూపుతామని ఆమే అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ఆధ్యక్షురాలు మార్త లావణ్య, ఎఫ్. ఎం. ఎం. సంఘీక సేవా సంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ ఎ. అజయ్ కుమార్, ట్రైనర్ రజిత, ఎస్.ఎచ్.జి ప్రతినిధులు నాగజ్యోతి, పూజశ్రీ, కళ్యాణి పాల్గొన్నారు.

# ఎల్లంకి గ్రామ వీఆర్ఏ కర్రీ యాదగిరి మృతి

– నివాళులు అర్పించి, ప్రభుత్వం నుండి ఆర్థిక సహకారం

– అందజేసిన తహసీల్దార్ లాల్ బహదూర్



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

మండలంలోని ఎల్లంకి గ్రామ వీఆర్ఏ కర్రీ యాదగిరి (70) గురువారం రాత్రి మరణించారు. విషయం తెలుసుకున్న రామన్నపేట మండల తహసీల్దార్ లాల్ బహదూర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సిబ్బంది, వివిధ గ్రామాల వీఆర్ఏలు కలిసి యాదగిరి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, ప్రభుత్వం తరుపున రూ.20,000/- రూపాయలు దహన సంస్కారాల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి ప్రభుత్వం నుండి వచ్చే సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

## -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## -రైతులు లాభసాటి పంటలను సాగు చేయాలి

## -నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రైతాంగ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం మంత్రి సత్తుపల్లి మండలంలో పర్యటించి సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పలు రోడ్డు నిర్మాణ సింగరేణి వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కో ఆపరేటివ్ సొసైటీ జిపి భవనాలను ప్రారంభించారు.బుగ్గపాడు గ్రామంలో బుగ్గపాడు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నాగుపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్డు నిర్మాణ పనులకు కాకర్లపల్లి గ్రామంలో బి.టి సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి కాకర్లపల్లి గ్రామంలో నిర్మించిన కోపరేటివ్ సొసైటీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కొత్తగూడెం- పాల్వంచ ప్రాంతంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఈ నెలలో బృందం పర్యటన కూడా ఉంటుందని అన్నారు. పొలాలకు నీరు పిల్లలకు చదువు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అందించిందని అన్నారు. బేతుపల్లి కాలువ తన హయాంలో పూర్తి చేశామని వేంసూరు మండలం నేడు పచ్చగా తయారయిందని అన్నారు. ఆ మండలంలో యువత అమెరికాలో సంపాదించి నేడు హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీలు ప్రారంభించారని , 40 ఏళ్ళ క్రితం త్రాగునీరు లేని గ్రామాలు నేడు పంటల మయం చేశామని తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్త వ్యవసాయ సహకార సంఘాలు అవసరమైతే స్థానిక ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుని ప్రతిపాదనలు పంపాలని మంత్రి సూచించారు. సహకార సొసైటీలను బలోపేతం చేయడం ద్వారా ఎరువులు గోదాములే కాకుండా యంత్ర సామాగ్రి కూడా అందించే కార్యక్రమం శ్రీకారం చుడుతున్నామని అన్నారు. రైతుల ముఖాలలో చిరునవ్వు ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశారని రైతు బీమా క్రింద 3 వేల కోట్లు రైతు బంధు క్రింద 7600 కోట్లు అందించారని అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా క్రింద రైతుల ఖాతాలలో దాదాపు 10 వేల కోట్లు జమ చేయబోతున్నామని అన్నారు. రాబోయే పంట సీజన్ నుంచి రైతులకు పూర్తి స్థాయిలో పంట బీమా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ రైతుల సంక్షేమం కోసం దాదాపు మొదటి సంవత్సరం 40 వేల కోట్లు ఖర్చు చేశామని, మార్చి లోపుల మరో 10 వేల కోట్లు రైతాంగ పథకాల కోసం ఖర్చు పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయు దయానంద్ మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామంలో బీటి రోడ్డు సహకార సంఘం భవనం నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని సహకార సంఘం ద్వారా రైతులు లబ్ధి పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.మన వ్యవసాయ శాఖ మంత్రి స్వయంగా రైతు గనుక రైతుల కష్టనష్టాలు తెలుసుకొని దానికి అనుగుణంగా పథకాలను ప్రవేశ పెడుతున్నారని అన్నారు.సన్న రకం వడ్లకు బోనస్ అందించడం వల్ల ప్రతి రైతుకు ఎకరానికి 10 నుంచి 15 వేల వరకు లాభం వచ్చిందని అన్నారు. రైతులు పండించే పంటకు బీమా కల్పించే దిశగా ప్రభుత్వం పూర్తి ప్రీమియం చెల్లిస్తూ పంటల బీమా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారని త్వరలో యాతాలకుంట వద్ద టన్నెల్ పూర్తి చేసుకుని సత్తుపల్లి, వేంసూరు మండలాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు అభివృద్ధి పనుల కోసం డి.ఎం.ఎఫ్.టి. నిధులు రైతులకు ఉపయోగపడే చెక్ డాం, పొలాలకు వెళ్లే దారులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమాలలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేందర్ సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ సత్తుపల్లి మండల తహసీల్దార్ యోగేశ్వర రావు సొసైటీ అధ్యక్షులు కార్యవర్గం సభ్యులు సత్తుపల్లి పట్టణ మండలం ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆచరణ లేని ప్రభుత్వ విధానాలతో ప్రజా ధనం రోడ్ల పాలు

## ఎనుమముల క్రిస్టియన్ కాలని వంద ఫీట్ల రోడ్డున కిలోమీటర్ల మేర బారి పైపులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రజాధనం రోడ్లపైనే దర్శనమిస్తుండడం పట్ల ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు గత మూడు నాలుగు సంవత్సరాల క్రితం నుంచి ఈ పైపులు ఇక్కడే ఉంటున్నాయి సుమారు మూడు నాలుగు కిలోమీటర్ల మేర ఇలా ఒకదానిమీద ఒకటి చాలా విలువైనటువంటి పైపులు కోట్ల రూపాయల విలువ చేసేవి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం కోసమా లేదా మంచినీటి పైప్లైన్ల కోసం వీటిని తీసుకువచ్చి ఇక్కడ పెట్టినారా తెలియదు కానీ గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఇక్కడనే దర్శనమిస్తూ ఏ విధమైనటువంటి అభివృద్ధికి నోచుకోకుండా మరి రోడ్డుకు అడ్డంగా ఇక్కడ పెట్టడంపై ప్రజల్లో తీవ్ర అనుమానాలకు తవిస్తుంది గత ప్రభుత్వంలో బిల్లులు తీసుకొని పైపులు ఇక్కడ పెట్టినటువంటి కాంట్రాక్టర్లు మళ్లీ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా వీటిని మళ్లీ కొనుగోలు చేసినట్లు చూపిస్తారా ప్రజాధనాన్ని మరోసారి దుబారా చేయబోతున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వరంగల్ తూర్పు నియోజకవర్గం,వర్ధన్నపేట నియోజకవర్గం మధ్యలో ఉండేటువంటి ఏనుమాముల మార్కెట్ క్రిస్టియన్ కాలనీ 100 ఫీట్ల రోడ్డులో ఈ యొక్క పైపులు నిలువ చేసి ఉంచారు ఇంత విలువైన పైపులను ఈన్ని సంవత్సరాలుగా ఇక్కడ పెట్టడం పట్ల ప్రజలు అనుమానాలకు తావిస్తోంది

### మాకేంటి అనే విధంగా,ప్రభుత్వం యంత్రాంగాలు చోద్యం చూస్తున్నాయి

ఇంత విలువ గల పైపులు రోడ్డుకు అడ్డంగా పెట్టడం పట్ల ప్రజలు తమ ధనాన్ని ప్రభుత్వాలు తమకు ఇష్టం వచ్చిన విధంగా దుబారా చేస్తున్నారని తాము కట్టే పన్నులను ఇలా దుబారా చేయడం పట్ల ప్రభుత్వం తన కస్టోడియన్ పాత్ర నుంచి వైదొలిగి కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి ఇటువంటి కార్యకలాపాలు చేపడుతున్నాయని ప్రభుత్వాలు ఏ రకంగా చూసినా కూడా ప్రజల మేలు కోరే విధంగా చూడకపోవడం పట్ల తీవ్ర అసహనానికి ప్రజలు గురవుతున్నారు.

### ఊరికే పైపులను కంపెనీలు ఇక్కడ పెట్టవు

ఇంత విలువైన పైపులను డబ్బులు ఇవ్వకుండా ఏ కంపెనీ వారు కూడా ఇలా ఇక్కడ వృధాగా పెట్టే పరిస్థితిలో ఉండవు మరి కొనుగోలు చేసినటువంటి పైపులను వాడకుండా వదిలివేయడం పట్ల ప్రభుత్వాలు ఏ రకమైన నిబద్ధత కనబరుస్తున్నాయి అనేది ప్రజల్లో ప్రశ్నార్ధకంగా మిగిలిపోయింది ఇప్పటికైనా ప్రభుత్వాలు దీనికి సంబంధించినటువంటి పూర్తి వివరాలు సేకరించి ఈ



పైపులు దేనికోసం కొనుగోలు చేశారు మరి ఈ పైపులను కొనుగోలు చేసిన సమయంలో వాడుకునేటిది మెమొరండం ఆఫ్ అండర్స్టాండింగ్ ప్రకారం కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించిన క్రమంలో మరి ఇవి ఏ రకంగా ఉపయోగించేందుకు అప్పుడు ఒప్పందాలు కుదుర్చుకున్నారు అనేది విషయాలు కూలంకుశంగా చర్చించి విచారణ నిర్వహించి ఈ పైపులను వాడకం లోకి తీసుకువచ్చి ప్రజాధనాన్ని దుబారా చేయకుండా ఇప్పటికైనా వాడుకునేటట్లు దాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చి ప్రజల ధనాన్ని కాపాడవలసిందిగా. పన్నులు కడుతున్నటువంటి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు అసాంఘిక కార్యకలాపాలు అనేకం ఇక్కడ చేసుకుంటున్న నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు వ్యవహరించడం ప్రభుత్వాలు దీని పై శ్రద్ధ పెట్టకపోవుడు కూడ ప్రజలకు శాపంగా మారింది.

# బాణాపురం ఎన్హెచ్ హైవే రోడ్డు దగ్గర అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజలను ప్రమాదాల నుండ-కాపాడాలి...

## మోకు కనకా రెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణంలో బాణాపురం ఐదో వార్డు ఎన్ హెచ్ రోడ్డు దగ్గర అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ఎల్లముల, సిద్దంకి, పెదరాంచర్ల, పోచన్నపేట, సిద్దిపేట, హైదరాబాద్ రోడ్లను కలుపుతూ... ఉన్నటువంటి రోడ్డును బ్లాక్ చేయకుండా అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రోడ్డును సందర్శించి అనంతరం మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ... ఏసీ రెడ్డి నగర్ బాణాపురం ఇందిరమ్మ కాలనీ ఇండ్లన్నిటిని రాబోయే రోజులలో అభివృద్ధి కాకుండా అడ్డం వస్తుంది అని అన్నారు. కాబట్టి తక్షణమే జిల్లా కలెక్టర్ ఆర్ %ు% బి అధికారులు స్పందించి అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి సహకరించాలని అన్నారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్, బోడ నరేందర్, పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, బాల్నే వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, పాము శ్రీకాంత్, బూడిది ప్రశాంత్, మంగ బీరయ్య, శాఖ కార్యదర్శిలు గుండె మల్లేష్, బూడిది అంజమ్మ, చీర రజిత, చింతల శ్రీలత, మునిసిపట్ల జయ, ఏనుగుల కమల, శ్రీపతి మమత, బండ దినేష్, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడి ఎంపిక

### జిల్లా అధ్యక్షుడుడాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

నకరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన బుడిగ సైదులు కు భారతీయ జనతా పార్టీ నకిరేకల్ మండల అధ్యక్షులుగా నియమితులైనారు నాపై నమ్మకంతో సహకరించిన రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకరేకంటి మొగులయ్య,జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న మరియు 30 మంది బూతు అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు మండల అధ్యక్షుడి ఎంపిక పై హర్షం వ్యక్తం చేసిన భారతీయ జనతాపార్టీ నాయకులు,ప్రముఖులు ఈ సందర్భంగా బుడిగ సైదులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపి పార్టీని మండల స్థాయిలో బలోపేతం చేస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి నా బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యనాల శంకర్ రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సైదులు, మాజీ మండల అధ్యక్షుడు యనాల శ్రీనివాస రెడ్డి,సీనియర్ నాయకులు జిల్లా డాకయ్య,బ్రహ్మదేవర రవిశంకర్,రామ్మూర్తి చారి తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్ అభివృద్దే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్న ప్రజా పాలన..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించి అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనులు చేపటేందుకు కృషి చేస్తాం అన్ని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్/మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ ఈరోజు సాయి నగర్ తండా నందు రూ.30.00లక్షలు/గోకుల్ ప్లాట్స్ నందు రు.186.00లక్షలు,ఇజత నగర్ వికర్ సెక్షన్ నందు రు.25.00లక్షలు,కాకతీయ హిల్స్ నందు రు.16.20లక్షలు,నవభారత్ నగర్ నందు రు.50.00లక్షలు,మియపూర్ మెట్రో స్టేషన్,కాల్వరీ చర్చ్ రోడ్ రు.33.00లక్షలు,ఆదిత్య నగర్ నందు రు.18.00లక్షలు,యశోద హాస్పిటల్డ్ నందు రు.46.00లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్డు మరియు బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ,నాయకులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,స్థానిక డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,డివిజన్ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..



# జెఎంజె హైస్కూల్‌లో ముగ్గుల పోటీలు

**శాలిగౌరారం, అక్షిత ప్రతినిధి :**

శాలిగౌరారం మార్కెట్ లోని జెఎంజె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో శుక్రవారం విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అన్ని రంగులతో అందంగా ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ పంతంగి జానయ్య ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు గాజుల రమేష్, కొయ్యడ శివశంకర్,యాదయ్య, ఖాజా మోహినూద్దీన్,సువర్ణ డెంకల వెంకటమ్మ,సత్యవతి, నాగలక్ష్మి,ఉమారాణి, మౌనిక పావని, మమత లు పాల్గొన్నారు.

# తెలుగు సంప్రదాయాలతో సంక్రాంతి పండగ

## – అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి,

**అక్షిత ప్రతినిధి :**

ఆర్మూర్, జాతీయ రహదారి ప్రక్కన బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్ లో గల అల్ఫోర్స్ పాఠశాల యందు సాంప్రదాయాలకు ఆచారాలకు నిదర్శనం అని ముందస్తు సంక్రాంతి పండగ అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించగా చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి,. పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల యందు విద్యార్థులతో సంక్రాంతి పండగ ఘనంగా జరిపారు. పిండి వంటలు చేసి సంక్రాంతి పండగ ప్రతి కుటుంబంలో సంతోషం ఉండాలని అన్నారు. అనంతరం భోగి మంటలు కాల్చారు. ఈ సంక్రాంతి పండగలో విద్యార్థులు విద్యార్థినిలు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కనుల పండుగగా శ్రీనివాసుడి కళ్యాణం..

## పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

**పఠాన్ చెరువు అక్షిత ప్రతినిధి..**

పఠాన్ చెరువు లోగల జెపి కాలనీలో ఏర్పాటు చేసిన "శ్రీశ్రీశ్రీ శ్రీనివాస కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయిన శేరిలింగంపల్లి గౌరవ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ . స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణం కనుల పండువగ జరిగింది. అనంతరం శ్రీనివాసునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రాసదములను పుచ్చుకున్నారు. అనంతరం నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సీసాల రాజు, సీనియర్ నాయకులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, స్థానిక సీనియర్ నాయకులు, నిర్వాహకుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమబద్ధికరించుకోకుంటే మూడింతల పన్ను

## ఎండీ.యూసుఫ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు మార్చి 31లోగా తమ దరఖాస్తులను క్రమబద్ధికరించు కోకుంటే మూడింతలు పన్ను చెల్లించాల్సి ఉంటుందని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ తెలిపారు. శుక్రవారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం 14,328 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 190 దరా?స్తులను పరిశీలించి ఆమోదం ఇచ్చామన్నారు. 2, 027 కొన్ని తప్పులు, 1877 దరఖాస్తులకు సరైన పత్రాలులేవన్నారు. ఎల్ఆర్ఎస్ వల్ల మున్సిపాలిటీకి ఇప్పటివరకు రూ.1.74 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. వేరే ప్రభుత్వ కార్యక్రమాల వల్ల మిగిలిన దరఖాస్తులను పరిశీలన జరగలేదని త్వరలో చేస్తామని ఆయన తెలిపారు. దరఖాస్తులకు రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణకు గడువు ఇచ్చినదని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ పరిధిలో ఆస్తిపన్ను, నీటినల్లా, ఖాళీ స్థలాల(విఎల్టీ)పై పన్నుల వసూలుకు స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం, పాత బకాయిలు ప్రైవేట్ భవనాలు, ప్రభుత్వ భవనాలపై ఆస్తి పన్ను రూ.20.18కోట్లు, ఇందులో ప్రభుత్వ భవనాల పై ఆస్తిపన్ను, ఇళు ,, దుకాణాలు, అపార్ట్మెంట్లపై ఆస్తి పన్ను రూ.5.35 కోట్లున్నాయన్నారు. పన్నుల వసూలు కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని సంక్రాంతి సెలవుల తరవాత పన్నుల వసూలు ముమ్మరం చేస్తామని ఆయన తెలిపారు. అన్నారు. ఆయన వెంట రెవిన్యూ అధికారి జి.జ్ఞానేశ్వరి, టీపిఎస్ అంజయ్య, జెఏ జి.శంకర్ లున్నారు.

# జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో నిర్వహించిన కబడ్డీ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొని,క్రీడాలను ప్రారంభించి క్రీడాకాలకు శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని- రాజా రామ్మోహన్ రెడ్డి దంపతులు.మొదటి ఆటలో క్రీడాకారులతో పాటు కబడ్డీ ఆట ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూమరుగున పడుతున్న గ్రామీణ క్రీడలను సంక్రాంతి పర్వదినం సందర్భంగా,జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు,సాంప్రదాయ క్రీడా ఆయన కబడ్డీ నిర్వహించడం సంతోషదాయకమని, నేటి యువతలో గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని కోరారు, ఆధ్యాత్మిక సాహితి క్రీడల పట్ల అందరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని పిలుపునిచ్చారు, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన క్రీడాకారులు గెలుపును నిలుపుకోవాలని,ఓడినవారు గెలుపు కోసం ప్రయత్నించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,పాలకుర్తి సోమనాద ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రేడ్డి, మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య ,వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పుల్లూరు దామోదర్ రెడ్డి,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్,మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బండి రాజేంద్రప్రసాద్,మండల ముఖ్య నాయకులు,మాచర్ల ప్రభాకర్,మచ్చ నిల్లయ్య,గోవర్ధన్ రెడ్డి, కోతి వీరన్న, గారే బిక్షపతి,ఉల్లెంగుల యాదగిరి, మల్యాల నరసింహ మూర్తి,చిట్యాల వెంకన్న, దేదావత్ రామ,పట్టణ యూత్ అధ్యక్షులు పీరని ప్రవీణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఫెరోజ్,మండల యూత్ నాయకులు గిరిగాని వేణు, ఎనగందుల సంతోష్,అశోక్, బక్కతట్ల శేఖర్, గుగులోతు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు సుమారు 1లక్షల 10 వేల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు.ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

